జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php



కావలెను

రాష్ట్ర వ్యాప్తంగా నూతన శకాన్ని లిఖించబోతున్న

పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి

ఆంధ్రప్రదేశ్ 175 నియోజకవర్గాల నుంచి 175 మంది వాలంటీర్స్ ని నియమిస్తుంది.

ప్రతి వాలంటీర్ కు

నెలకు Rs.25,000/-

Salary ఇవ్వబడును.

విద్యా, వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా వాలంటీర్ గా చేరవచ్చు.

ఆసక్తి గలవారు మీ బయోడేటాను ఆధార్ కార్డు తో సహా

మీ ప్రాంతంలో ఉన్న పార్స్ లీడర్స్ ని సంప్రదించవచ్చు.

లేదా ఈ క్రింది నెంబర్

7660027683 కి వాట్సాప్ చేయగలరు.



సంపుటి 15 సంచిక 256 విశాఖపట్నం | మంగళవారం 16 మే 2023 | 8 పేజీలు | వెల : 5.00


# రోడ్ల పక్కన నిర్మాణాలకు...



## ఇంపాక్ట్ వాత..

## వ్యతిరేకిస్తున్న బిల్డర్స్..

అమరావతి, : పట్టణ ప్రాంతాల్లో రహదార్ల పక్కన నిర్మాణా లకు ఇంపాక్ట్ ఫీజు విధించేందుకు నిర్దేశిం చిన జీవో 117 పై ప్రభుత్వం పునరాలో చనలో పడ్డట్టు తెలుస్తోంది.. జీవో అమ లులో అధికారులకు ప్రతిబంధకాలు ఎదురవుతున్నా యి.. నగరపాలక సంస్థ లు, మునిసిపాల్టిలు, నగర పంచాయతీ లతో పాటు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలు, రాజధాని ప్రాంత ప్రాధికార అభివృద్ధి సంస్థ (సీఆర్‌డీఏ), విశాఖ పట్టణం మెట్రో పాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ పరిధిలో ఇంపాక్ట్ ఫీజు వసూలుకు గత ఏడాది ఆగస్టు 11వ తేదీన ప్రభుత్వం జీవో జారీ చేసింది. వ్యక్తిగత భవనాలు, అపార్టుమెంట్లు, రోడ్డు మార్జిన్‌లో నిర్మించే ఏ కట్టడానికైనా ఇంపాక్ట్ ఫీజు వసూలు చేయాలని ప్రభుత్వం నిర్దేశించింది. ఎక్కడైనా 60 అడుగులకు పైగా ఉన్న ప్రధాన రోడ్ల వెంట భవన నిర్మాణానికి అనుమతి తీసుకోవాలంటే ఇంపాక్ట్ ఫీజును తప్పనిసరి చేసింది. పట్ట ణాలు, నగరాల్లో పెరుగుతున్న జనాభా పట్టణీకరణ.. నగరీకరణ.. అవసరాలకు తగ్గట్టుగా మాస్టర్‌ప్లాన్ ల్యాండ్ యూజ్ పాలసీ, మౌలిక సదుపాయాల కల్పనకు అవసరమైన నిధులు పెద్దఎత్తున వెచ్చించాల్సి రావటం ప్రభుత్వానికి కష్టతరంగా మారుతున్న నేపథ్యంలో ఇంపాక్ట్ ఫీజు వసూలుకు ప్రతిపాదనలు వచ్చాయి. దీన్ని ముందుగా ప్రయోగాత్మకంగా అమలు చేద్దామని భావించి ఆ తరువాత రాష్ట్రం మొత్తంగా అమల్లోకి తెస్తూ మార్గదర్శకాలు జారీ చేసింది. పురపాలక సంస్థలను స్వయం పోషకాలుగా తీర్చిదిద్దే క్రమంలో ఇంపాక్ట్ ఫీజు అదనపు ఆదాయ వనరుగా అందుబాటులో ఉంటుందనేది కూడా ప్రభుత్వ యోచన.

**ఇదీ ఇంపాక్ట్ విధానం**

మాస్టర్‌ప్లాన్ రోడ్లు, జాతీయ, రాష్ట్ర రహదార్లు, బైపాస్‌రోడ్లు, ఇన్నర్, అవుటర్ రింగురోడ్ల నిర్మాణంతో ఆయా ప్రాంతాల్లో భూములకు గిరాకీ ఉంటుంది.. పట్టణాల్లో సాధారణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కంటే అదనంగా ఇక్కడ వసతుల కల్పన జరగాలి.. దీనివల్ల పెద్దఎత్తున భూముల ధరలు పెరుగుతాయి. దీన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ప్రభావ రుసుం చెల్లించేలా ఉత్తర్వులు జారీ చేసింది. ప్రధాన రోడ్ల చెంతన నిర్మించే భవనాలకు, కట్టడాలకు ప్లాన్‌లు మంజూరు చేసే సమయంలోనే ఇంపాక్ట్ ఫీజు చెల్లించాలని ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. దీనివల్ల పట్టణాభివృద్ధి విస్తరణకు అవసరమైన ఆదాయ వనరులు సమకూర్చుకోవటంతో పాటు అర్బన్ డెవలప్‌మెంట్ ఏరియా (ఉడా) బలోపేతం కాగలవనేది ప్రభుత్వ భావన. పట్టణాలు..నగరాలు..ఉడాలు.. నగర పంచాయతీల పరిధిలో 60 అడుగుల నుంచి 150 అడుగుల రహదార్లకు ఇరువైపులా 250 మీటర్ల పరిధిలో నిర్మించే భవనాలకు ఇంపాక్ట్ ఫీజు వర్తిస్తుంది. భవన నిర్మాణానికి అనుమతిచ్చే సమయంలో దీన్ని చెల్లించాలి. గ్రేటర్ విశాఖ మునిసిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ), విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ (వీఎంసీ), గుంటూరు మునిసిప్ కార్పొరేషన్ (జీఎంసీ)లు ఓ కేటగిరీగా, మిగిలిన నగరపాలక సంస్థలు రెండో కేటగిరీగా, మునిసిపాల్టిలు, నగర పంచాయతీలు 3వ కేటగిరీగా గుర్తించటంతో పాటు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీల పరిధిలోని గ్రామ పంచాయతీల్లో చదరపు గజానికి ఇంపాక్ట్ ఫీజులను ప్రభుత్వం నిర్ణయించింది. ఆయా ప్రాంతాల్లో మార్కెట్ ధరలకు అనుగుణంగా స్టాంప్స్, రిజిస్ట్రేషన్ శాఖ సమన్వయంతో ఫీజులు వసూలు చేయాలని నిర్దేశించింది.

### కొత్తగా ఎన్నికైన 8 మంది

# వైసీపీ ఎమ్మెల్సీల ప్రమాణస్వీకారం..




అమరావతి: కొత్తగా ఎన్నికైన 8 మంది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన శాసన మండలి సభ్యులు ఈ రోజు ప్రమాణస్వీకారం చేశారు.. వారితో ప్రమాణస్వీకారం చేయించారు మండలి ఛైర్మన్ మోషేన్ రాజు అసెంబ్లీ ప్రాంగణంలో ఈ ప్రమాణస్వీకారం కార్యక్రమం నిర్వహించారు..శాసన మండలి సభ్యులుగా రామ సుబ్బారెడ్డి, మేరుగ మురళీధర్, కవురు శ్రీనివాస్, వంకా రవీంద్రనాథ్, కుడిపూడి సూర్యనారాయణ రావు, నర్తు రామారావు, సుబ్రహ్మణ్యం సిపాయి, డా. అల్లంపూర్ మధుసూదన్ ప్రమాణస్వీకారం చేశారు. కాగా, స్థానిక సంస్థల కోటాలో గెలిచిన వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీలు ప్రమాణ స్వీకారం చేశారు. మండలి ఛైర్మన్ మోషేన్ రాజు వీరితో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు, మంత్రులు ధర్మాన ప్రసాదరావు, చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, చీఫ్ విప్ ప్రసాద్ రాజు, ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు హాజరయ్యారు..

# రాజస్థాన్ కాంగ్రెస్‌లో విభేదాలు మరింత తీవ్రం..

### అశోక్ గెహ్లాట్ సర్కారుకు సచిన్ పైలట్ అల్టిమేటం



జైపూర్: అసెంబ్లీ ఎన్నికల ముందు రాజస్థాన్ కాంగ్రెస్‌లో అంతర్గత విభేదాలు తీవ్రమవుతున్నాయి. ఇప్పటికే సీఎం అశోక్ గెహ్లాట్ పై పలుమార్లు విమర్శలు చేసిన మాజీ డిప్యూటీ సీఎం, సీనియర్ నేత సచిన్ పైలట్.. ఇటీవల సొంత ప్రభుత్వానికి వ్యతిరేకంగా పాదయాత్ర చేపట్టారు. ఇప్పుడు ఏకంగా గెహ్లాట్ సర్కారుకు ఓ అల్టిమేటం జారీచేశారు. గత బీజేపీ ప్రభుత్వాల అవినీతిపై 15 రోజుల్లోగా చర్యలు చేపట్టకపోతే తన ఆందోళనను మరింత ఉద్ధృతం చేస్తానని పైలట్ హెచ్చరించారు.గతంలో బీజేపీ పాలనలో రాష్ట్రంలో చోటుచేసుకున్న అవినీతి, ప్రభుత్వ రిక్రూట్‌మెంట్ పరీక్షల పేపర్ల లీకేజీ తదితర అంశాలపై విచారణకు డిమాండ్ చేస్తూ సచిన్ పైలట్ చేపట్టిన ఐదు రోజుల 'జన్ సంఘర్ష్ యాత్ర' ఇవాళ్టితో ముగిసింది. ఈ సందర్భంగా పైలట్ మాట్లాడుతూ.. 'అవినీతికి వ్యతిరేకంగా నేను, సీఎం గెహ్లాట్ పోరాడాం. కానీ ఇప్పుడు ఆయన ఎలాంటి చర్యలు తీసుకోవట్లేదు. బీజేపీ నాయకురాలు, మాజీ సీఎం వసుంధరా రాజే హయాంలో జరిగిన అవినీతిపై ఉన్నత స్థాయి దర్యాప్తు చేపట్టాలి. ప్రస్తుతం ఉన్న రాజస్థాన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను రద్దు చేసి కొత్త కమిషన్‌ను ఏర్పాటు చేయాలి. పేపర్ లీకేజీ కారణంగా నష్టపోయిన వారికి పరిహారం చెల్లించాలి. 15 రోజుల్లోగా గెహ్లాట్ సర్కారు ఈ డిమాండ్లపై స్పందించాలి. లేదంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలను ఉద్ధృతం చేస్తా' అని పైలట్ హెచ్చరించారు. తాను చేపట్టబోయే ఆందోళన మూలంగా తలెత్తే ఎలాంటి పరిణామాలకు భయపడబోనని, చివరి శ్వాస వరకు ప్రజల కోసమే పోరాడుతానని సచిన్ పైలట్ తెగేసి చెప్పారు. చాలారోజులుగా సీఎం అశోక్ గెహ్లాట్, సచిన్ పైలట్ మధ్య విభేదాలు కొనసాగుతున్నాయి. వసుంధర రాజే హయాంలో జరిగిన అవినీతిపై చర్యలు తీసుకోవాలని ఇటీవల సచిన్ పైలట్ ఒకరోజు నిరాహార దీక్ష చేయగా.. అశోక్ గెహ్లాట్ ఆమెను పొగడ్తల్లో ముంచెత్తారు. దాంతో వారి మధ్య విభేదాలు మిరంత తీవ్రమయ్యాయి. సీఎం గెహ్లాట్ కాంగ్రెస్ అగ్ర నేత సోనియాగాంధీని కాకుండా వసుంధరా రాజేను తన నాయకురాలిగా భావిస్తున్నాడంటూ పైలట్ ఎద్దేవా చేశారు.



## ఎంపి అవినాష్ రెడ్డికి సిబిఐ నోటీస్

హైదరాబాద్ : మాజీ మంత్రి వివేకానంద హత్య కేసులో విచారణను హాజరుకావలసిందిగా వైసిపి ఎంపి అవినాష్ రెడ్డికి నేడు సిబిఐ నోటీసు జారీ చేసింది.. హైదరాబాద్ కోఠిలోని కార్యాలయానికి రేపు మధ్యాహ్నం 3 గంటలకు రావలసిందిగా ఆ నోటీస్ లో పేర్కొన్నారు.. ఇప్పటికే పలు మార్లు విచారణకు హాజరైన అవినాష్ తనను అరెస్ట్ చేయకుండా ముందస్తు బెయిల్ కోసం హైకోర్టుని గతంలో ఆశ్రయించారు.. అయితే ఆ పిటిషన్ విచారించిన కోర్టు అవినాష్ కు బెయిల్ మంజూరు చేయకుండా విచారణను వాయిదా వేసింది.. దీనిపై సుప్రీం కోర్టుకు అప్పిల్ కు అవినాశ్ వెళ్లారు.. ఇరువర్గాల వాదనలు విన్న సుప్రీం కోర్టు గత నెల 25 వ తేది వరకు మాత్రమే అవినాష్ ను అరెస్ట్ చేయవద్దంటూ ఆదేశించింది.. దీంతో ఏప్రిల్ 25 తర్వాత అవినాష్ అరెస్ట్ తప్పదనే వాదలను బలంగా వినిపించాయి.. తాజాగా సిబిఐ అకస్మికంగా అవినాష్ కు రేపు విచారణకు రావలసిందిగా నోటీస్ ఇష్యూ చేసింది..

# ఏపిలో అగ్గి మంటలు

### పగటిపూట 46 డిగ్రీల ఉష్ణోగ్రతలు ..




అమరావతి, : ప్రచండ భానుడు నిప్పులు చెరిగాడు. వడగాల్పుల ధాటికి జనం అల్లాడిపోయారు. బయటకు వెళ్లలేక, ఇంట్లో ఉండలేక యాతన పడుతున్నారు. రోహిణి కార్తె రాకముందే రోళ్లు బద్దలయ్యే విధంగా భానుడు భగభగమంటున్నారు. ఎపిలోని అన్నిజిల్లలోనూ ఏకంగా 45 నుంచి 47 ఢిగ్రీల ఉష్ణోగ్రతలు సోమవారం నాడు నమోదయ్యాయి.. . ఉదయం 8 గంటల నుంచే మొదలైన ఎండ తీవ్రత రాత్రి 9 అయినా వడగాల్పులు తీవ్రత తగ్గడం లేదు . సోమవారం నాడు విజయనగరం, మన్యం, అల్లూరి, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ,ఉభయగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో 45 నుంచి 47డిగ్రీల సెంటీగ్రేడ్ ఈల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.కర్నూలు, నంద్యాల, వైఎస్ఆర్, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో 43 నుంచి 45డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు పెరిగాయి. 127 మండలాల్లో తీవ్రవడగాల్పు లు, 173 మండలాల్లో వడగాల్పులు, అల్లూరి జిల్లా 2, అనకాపల్లి 8, బాపట్ల 9, తూర్పుగోదావరి 17, ఏలూరు 3, గుంటూరు 13, కాకినాడ 18, కోనసీమ 15, కృష్ణా 18, ఎన్టీఆర్ 8, పల్నాడు 2, మన్యం 1, విశాఖ 3, పశ్చిమగోదావరి జిల్లాలోని 13 మండలా ల్లో తీవ్రవడగాల్పులు, మరో 173 మండలాల్లో వడగాల్పులు ప్రభావం చూపాయి. మరో అయిదు రోజుల పాటు వడగాల్పులతో ఎండలు మందే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. ప్రజలు ఎండ తీవ్రత పట్ల అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా వృద్ధులు, గర్భిణీలు, బాలింతలు తగిన జాగ్రత్తలు తీసు కోవాలని విపత్తు నిర్వహణ సంస్థ ఎండీ బీఆర్ అంబేద్కర్ సూచించారు. విపత్తు నిర్వహణ సంస్థ నుంచి ప్రజలకు అలర్ట్ సందేశాలు పంపుతున్నట్లు చెప్పారు. పగటి పూట 10 దాటిన తర్వాత అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావద్దని ప్రజలకు సూచించారు.

## ప్రతిపక్షాల ఐక్యతపై మమతా బెనర్జీ కండీషన్



కోల్‌కతా: పశ్చిమ బెంగాల్ సీఎం, తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) అధినేత్రి మమతా బెనర్జీ ప్రతిపక్షాల ఐక్యతపై సోమవారం స్పష్టత ఇచ్చారు. వచ్చే ఏడాది జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతిస్తామని తెలిపారు. అయితే ఆ పార్టీ కూడా మిగతా ప్రతిపక్ష పార్టీలకు మద్దతు ఇవ్వాలని కండీషన్ పెట్టారు. ప్రతిపక్షాల ఐక్యతపై ఈ మేరకు తొలిసారి నోరు విప్పారు. ఆ రాష్ట్ర సచివాలయంలో మీడియాతో ఆమె మాట్లాడారు. 'కాంగ్రెస్ బలంగా ఉన్న చోట, వారిని పోరాడనివ్వండి. మేం వారికి (కాంగ్రెస్‌కు) మద్దతు ఇస్తాం. అందులో తప్పు లేదు. అయితే ఇతర రాజకీయ పార్టీలకు కూడా వారు (కాంగ్రెస్) మద్దతు ఇవ్వాలి' అని ఆమె అన్నారు. కాంగ్రెస్‌కు మద్దతు కావాలంటే ఆ పార్టీ కూడా ఇతర పార్టీలకు మద్దతు ఇవ్వాలని స్పష్టం చేశారు.కాగా, లోక్‌సభ ఎన్నికల్లో సీట్ల పంపకం గురించి కూడా మమతా బెనర్జీ మాట్లాడారు. ప్రాంతీయ పార్టీల హవా ఉన్న చోట వాటికే సీట్లు కేటాయించాలని అన్నారు. బలమైన ప్రాంతీయ పార్టీలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. బీజేపీని అధికారం నుంచి దించిన కర్ణాటక ప్రజలకు తొలుత ఆమె అభివాదం చేశారు. అయితే అక్కడ గెలిచిన కాంగ్రెస్ పార్టీ గురించి ఈ సందర్భంగా ఎలాంటి ప్రస్తావన చేయలేదు.

# "వాయిస్ ఆఫ్ ద వాయిస్ లెస్" అన్నదే మాస్టర్ కీ ఛానల్ ఉద్దేశ్యం...

## బడుగు బలహీన వర్గాల సమస్యల పరిష్కారమే ఛానల్ ప్రథమ కర్తవ్యం

### స్నేహ క్లబ్, మాస్టర్ కీ ఛానల్ చైర్మన్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు






హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి): వాయిస్ ఆఫ్ ద వాయిస్ లెస్... అనే ఉద్దేశంతో మాస్టర్ కి ఛానల్ ఆవిర్భవించింది అని చైర్మన్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లో బడుగు బలహీన వర్గాల సమస్యలను ప్రపంచానికి తెలియజేసేందుకు మాస్టర్ కీ ఛానల్ ను త్వరలో సాటిలైట్ ఛానల్ గా రూపాంతరం చెందనుందని ఆయన పేర్కొన్నారు. అన్యాయం ఎక్కడ జరిగిన నిర్భయంగా ప్రపంచానికి చూపించి, అసమానతలు తొలిగిపోవాలని, ప్రతి ఒక్కరూ ఫోర్త్ ఎస్టేట్ ను కింగ్ లాగా చూడాలనేది తన ఆలోచన అని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. మాస్టర్ కి టీవీ ఛానల్ జనరల్ బాడీ సమావేశాన్ని విశాఖ నగరంలోని అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాస్టర్ కి ఛానల్ చైర్మన్ శివ భాగ్య రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజనులకి సొంతంగా ఒక టీవీ ఛానల్ ఉండాలని ఉద్దేశంతో మాస్టర్ కి ఛానల్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో చానల్స్ అన్ని రెండు పార్టీలకు మాత్రమే ఉన్నాయని, బహుజనుల కంటూ ఒక టీవీ ఛానల్ ఉండాలని ఉద్దేశంతో మాస్టర్ కీ ఛానల్ ప్రారంభించడం జరిగిందన్నారు. త్వరలోనే ఈ ఛానల్ ను సాటిలైట్ ఛానల్ గా మారుస్తున్నట్లు తెలిపారు. ఇందులో ప్రతి బహుజనుడిని ఓనర్ ను చేయాలనే ఉద్దేశంతో షేర్స్ ఇవ్వడం జరుగుతుందని వివరించారు. తద్వారా వారు పెట్టే పెట్టుబడి రెట్టింపు అవ్వడంతో పాటు సంఘంలో పేరు ప్రతిష్టలు సంపాదించుకోవచ్చు అని వెల్లడించారు. ..

**మాస్టర్ కి టీవీ ఛానల్ జనరల్ బాడీ సమావేశానికి ప్రత్యేక అతిథిగా ప్రముఖ ఆడిటర్ ఆకుల చంద్రశేఖర్ మాట్లాడుతూ......**

ఎలక్ట్రానిక్ మీడియాలో కూడా షేర్లు కొనడం జరుగుచున్నది అని,జీటి.వి,సూర్య టి.వి, జెమిని టి.వి,ల షేర్స్ నేడు మార్కెట్ లో వేల కొట్ల రూపాయలు ఇన్వెస్ట్మెంట్ జరుగుచున్న విషయాన్ని ఉదాహరిస్తూ , మాస్టర్ కీ టీ.వి. షేర్స్ తీసుకోవటం వల్ల కలిగే లాభాల గురించి వివరించారు. ప్రపంచంలో మీడియాలో వికేంద్రీకరణ విధానాన్ని తీసుకువచ్చిన ఏకైక వ్యక్తి శివ భాగ్య రావు అని కొనియాడారు. కార్యక్రమంలో తెలుగు రాష్ట్రాల నుండి పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. స్నేహ టీవీ ఎండి శ్రీ కటికల క్రాంతి కుమార్ ,మాస్టర్ కి టీవీ కంటెంట్ ఓనర్ అల్లాడి పున్నారావు , మాస్టర్ కి టీవీ ఏపీ మీడియా ఇన్చార్జి గురజాల శ్రీనివాసరావు, స్నేహ క్లబ్ నేషనల్ ప్రెసిడెంట్ పీఎం రాజు మాస్టర్ కి టీవీ తెలంగాణ మీడియా ఇంచార్జ్ బూరాన్ ప్రభాకర్ , పార్స్ స్టేట్ కోఆర్డినేటర్ నమ్మి అప్పారావు, దాసరి విజయప్రకాష్ , ప్రసాద్ , జి. కెన్ని బాబు, కె.బి. రాజు, బి .అప్పారావు , వి.ఆర్ గాంధీ, యస్. సూర్యనారాయణ పాల్గొన్నారు.






## ప్రారంభమైన ఎ.పి.ఇ.ఎ.పి సెట్ 2023 పరీక్షలు

### మొదటి రోజు 430మందికి గాను, 414 మంది హాజరు



చీరాల, మే 15, ప్రజాపాలన : సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి, ఎ.పి ఇ.ఎ.పి సెట్ – 2023 పరీక్షలు, కళా శాల టి.సి.యస్. ఐయాన్ సెంటర్ నందు ప్రారంభమయ్యాయని, కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు తెలియ జేశారు. సోమవారం కళాశాలలో, ఆంధ్రప్రదేశ్ లో ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసి కోర్సులలో అడ్మీషన్ల కోసం, జె.యన్.టి.యు, అనంతపురం వారి ఆధ్వర్యం లో, నిర్వహించ బడుచున్న ఎ.పి.ఇ.ఎ.పి సెట్ –2023 పరీక్షలు యం.పి.సి. వారికి, కళాశాలలోని టి.సి.యస్ ఐయాన్ సెంటర్ నందు, మే 15 నుండి, 19వ తేది వరకు, బై.పి.సి వారికి 15 నుండి 16 వ తేది వరకు, రోజుకు 2 షిఫ్టులలో, ఆన్ లైన్ లో నిర్వహిస్తున్నారని, కళాశాల ప్రధానోధ్యాపకులు డా. మొయిద వేణు గోపాల రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భముగా విద్యాశాఖ వారి నిబంధనలననుసరించి, విద్యార్థులను ఉదయం 7.30ల నుండి, 9గంటల వరకు, మద్యాహ్నం గం.1.30 నుండి గం.300 వరకు పరీక్షా కేంద్రములోకి అనుమతించ టం జరుగుతుందని తెలియజేశారు. విద్యార్థులు నిర్ణీత సమయములో పరీక్షా కేంద్రానికి చేరుకోవాలన్నారు. హాల్ టికెట్ తో పాటు, సెంటర్ రూట్ మ్యాప్ డౌన్ లోడ్ చేసుకోవచ్చునని తెలిపారు. ఎస్సీ,ఎస్టీ అభ్యర్థులు పరీక్షా కేంద్రాలవద్ద, తమ కుల ధృవీకరణ పత్రాలను సమర్పించా లన్నారు. వీటిని దృష్టిలో ఉంచుకొని విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు హాజరు కావాలని తెలిపారు. ఉదయం 215 మందికి గాను 206 మంది, మద్యాహ్నం 215 మందికి గాను 208 మంది, మొత్తం 430మంది అభ్యర్థులకు గాను, 414 మంది అభ్యర్థులు హాజరైనట్లు తెలిపారు. ఈ పరీక్షలకు డా. కె.శ్రీనివాసరావు పరిశీలకులుగా, డా.యస్.వి.డి అనిల్ కుమార్ డెప్యూటి సూపరింటెండెంట్ గా వ్యవహరిస్తున్నారు.

## రాష్ట్ర ప్రజా శ్రేయస్సు కోసం నారా లోకేష్ పాదయాత్ర 100 రోజుల శుభాభినందనలు..అహ్మద్ అలీ



ఎన్టీఆర్ జిల్లా విజయవాడ.. తెలుగు దేశం పార్టీ పశ్చిమ నియోజకవర్గం నాయకుడు. అహ్మద్ అలీ మాట్లాడుతూ. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్. యువగళం పాదయాత్రకు 100 రోజులు. 1269 కిలోమీటర్ల మైలురాయిని దాటేసిన ఈ ప్రయాణంలో, తనకు ఎదురైన ప్రతి హృదయంపై తనదైన ముద్రను వేసుకుంటూ... తిరుగులేని జనబలాన్ని పెంచుకుంటూ. బడుగు. బలహీన వర్గాల. ఎస్టి. ఎస్సీ, బీసీ మైనార్టీ కులాల ప్రజల ఆదరణ పొందుతూ.రాష్ట్రంలో ప్రజలను అనేక ఇబ్బందులు పెడుతున్న సైకో ప్రభుత్వాన్ని గద్దె దించే విధంగా. లోకేష్ బాబుకు చేపట్టిన ప్రజా శ్రేయస్సు కోసం .యువగళం పాదయాత్ర చేపట్టి 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా. యువ నేత తెలుగుదేశం పార్టీ నాయకులు నారా లోకేష్ బాబుకు. మరియు రాష్ట్ర ప్రజానీకానికి. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు. శుభాభినందనలు... లోకేష్ చేపట్టిన పాదయాత్ర ఇంకా ముందు ముందు విజయవంతంగా కొనసాగాలని పాదయాత్రలో ఎటువంటి ఇబ్బంది. ఎటువంటి ఆటంకాలు లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత. టిడిపి నాయకులకు. ప్రతి కార్యకర్తకు పై ఉందని... రాష్ట్రంలో చంద్రన్న పాలన వచ్చేందుకు ప్రతి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కష్టపడి పని చేయాలని రాష్ట్ర సంక్షేమానికి.. రాష్ట్ర అభివృద్ధికి . సమర్థమైన నాయకుడు నారా చంద్రబాబు నాయుడు మళ్లీ ముఖ్యమంత్రి రావాలని రాష్ట్ర ప్రజలు కోరుతున్నారని. టిడిపి నాయకులు ఆలీ అన్నారు...

## విద్యా కమిషనర్ సురేష్ కుమార్ ను కలిసిన ఎపిటిఎఫ్ నాయకులు



గుంటూరు, ప్రజాపాలన ప్రతినిధి: సోమవారం పాఠశాల విద్యా కమిషనర్ సురేష్ కుమార్ ను ఏపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి హృదయ రాజు,యస్ చిరంజీవి లు కలిసి ప్రాతినిధ్యం చేయడం జరిగింది. ప్లస్ టు పరిచయం చేస్తున్న కాలేజీల్లో ఎఫ్ఆర్ 22 (బి) ప్రకారం రెండు ఇంక్రీమెంట్ లు ఇవ్వాలని, గెజిటెడ్ హెూదా ఇవ్వాలని తదితర వున్న ప్రయోజనాలను కొనసాగించాలని కోరారు సిఎస్ఇ స్పందిస్తూ ం2 పై అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుంటామని తెలిపారు. ట్రాన్స్ఫర్స్, పదోన్నతులపై నేడు రాత్రిలోపు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి తో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. వెకేషన్ డిపార్ట్మెంట్ ను మార్చి అన్ని రకాల కృత్యాలను చేయిస్తున్నారని ... వీటన్నింటినీ తొలగించాలని లేదా నాన్ – వెకేషన్ డిపార్ట్మెంట్ గా మార్పు చేసి ఆర్జిత సెలవులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

# డెంగ్యూ నివారణ కోసం సమిష్టి పోరు సాగిద్దాం!

## జాతీయ డెంగ్యూ దినోత్సవ సందర్భంగా ప్రత్యేక కథనం

నల్లజర్ల:సమర్థవంతమైన సమాజ భాగస్వామ్యంతో డెంగ్యూ వ్యాధిని నివారిద్దాం.. డెంగ్యూ వ్యాధి నివారణే లక్ష్యంగా చేయి చేయి కలిపి ముందుకు సాగుదాం! అన్న నినాదాలను నిజం చేసేందుకు ప్రతీ ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు రావాలని వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగులు గ్రామ గ్రామానా నినదిస్తున్నారు. జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం అన్ని ప్రాంతాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమం గురించి నల్లజర్ల ప్రభుత్వాసుపత్రి వైద్యాధికారి డాక్టర్ తెల్లం గంగాధరరావు సోమవారం పత్రికల వారికి వివరిస్తూ, డెంగ్యూ వ్యాధి ఆర్బో వైరస్ జాతికి చెందినదని ఇది ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి చెందుతుందన్నారు.

**డెంగ్యూ వ్యాధి లక్షణాలివిగో...**

డెంగ్యూ వ్యాధి లక్షణాలు గురించి ఆయన చెబుతూ, ఉన్నట్టుండి జ్వరం ఉధృతంగా రావడం, తల నొప్పి మొదలై నొసటిపై ఎక్కువగా నొప్పి వస్తుందన్నారు. కంటి కదలికలు తగ్గడమే కాకుండా కదిలినప్పుడు భరించలేని నొప్పి రావడం, కండరాలు, కీళ్ల నొప్పులు, వాంతి అవుతున్నట్టు భ్రాంతి కలగటం, నోరు ఎండిపోవడం, అధిక దాహం, ఒళ్ళు నొప్పులు ఉంటాయన్నారు. ఈ లక్షణాలు తీవ్ర స్థాయికి చేరిన సందర్భంలో అందుబాటులో వున్న వైద్యులను తక్షణమే సంప్రదించాలని, ఎటువంటి పరిస్థితుల్లోనూ అశ్రద్ధ చేస్తే ఒక్కోసారి ప్రాణానికే ప్రమాదం సంభవించే అవకాశాలు లేకపోలేదని ఆయన హెచ్చరించారు. ముఖ్యంగా, సాధారణ జ్వరాల్లో కూడా ప్లేట్ లెట్స్ తగ్గే అవకాశం ఉందని, మామూలు సాదారణ స్థితిలో 1.5 లక్షల క్యూబిక్ మిల్లీ మీటర్లు వుండే ప్లేట్ లెట్స్ కౌంట్ 10 నుంచి 20 వేల కన్నా తగ్గినప్పుడే అది ప్రమాద సూచికగా పరిగణించే అవకాశం ఉందన్నారు. డెంగ్యూ జ్వరం వచ్చినప్పుడు జ్వరం తీవ్రతను తగ్గించడానికి చల్లని నీటిలో స్పాంజిని ముంచి శరీరాన్ని తుడవాలన్నారు. ఎలక్ట్రానిక్ పౌడర్ కానీ, పళ్ల రసాలు కానీ రోగికి అందించాలన్నారు. దీనివల్ల జ్వరం తీవ్రత తగ్గి ప్లేట్ లెట్స్ అదుపులోకి వస్తాయన్నారు. జ్వరం అదుపులోకి రావడానికి పారాసిటమాల్ మాత్రమే వాడాలని, నొప్పులు మాత్రలు ఏమాత్రం వాడరాదని స్పష్టం చేశారు. రోగి తీవ్రతను బట్టి ప్రభుత్వాసుపత్రి వైద్యులను సంప్రదించాలని హితవు పలికారు.

**వ్యాధి నిర్ధారణ పరీక్షలే కీలకం!**

డెంగ్యూ వ్యాధి నిర్ధారణలో ఆరోగ్య పరీక్షలే కీలకం. ప్లేట్ లెట్స్ కౌంట్, డెంగ్యూ స్ట్రిప్ టెస్ట్ వంటి సాధారణ పరీక్షలతో డెంగ్యూ ని నిర్ధారించడం ఎంతమాత్రం సరికాదు. ప్రభుత్వాసుపత్రుల్లో అందుబాటులో వుండే ఎన్ ఎస్–1 యాంటిజన్, ఐ జి ఎం, ఐ జి జి పరీక్షలు తప్పనిసరిగా చేయించాలి. అదే విధంగా జిల్లా స్థాయి ఆసుపత్రుల్లో అందుబాటులో వుండే మాక్ ఎలీషా పరీక్ష తప్పకుండా చేయిస్తే మంచిది.

**డెంగ్యూ వ్యాధి నివారణకు ప్రజా చైతన్యమే కీలకం!**

డెంగ్యూ వ్యాధి రాకుండా అందుకు గురించి ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు గ్రామాల్లో ఏర్పాటు చేసి ప్రజలు తీసుకోవాల్సిన మెలుకువలు గురించి వివరిస్తున్నామన్నారు. డెంగ్యూ వ్యాధికి నివారణ ఒక్కటే ముఖ్యమని, లార్వా దశలోనే వీటిని నివారించేందుకు అన్ని చర్యలు చేపడుతున్నట్టు ఆయన చెప్పారు.



కారకాలైన దోమలు నివారణ చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా, మనం మన పరిసరాల పరిశుభ్రత పై శ్రద్ధ వహించాలి. జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా "సమర్థవంతమైన సమాజ భాగస్వామ్యంతో డెంగ్యూ వ్యాధిని నివారిద్దాం..." అనే నినాదాన్ని ప్రజల్లోకి చేరేలా విస్తృతంగా ప్రచార అవగాహన కార్యక్రమాలను తమ క్షేత్రస్థాయి ఉద్యోగులతో నిర్వహిస్తున్నామని నల్లజర్ల ప్రభుత్వాసుపత్రి వైద్యాధికారి డాక్టర్ గంగాధరరావు వివరించారు.

**దోమకాటు ద్వారా వ్యాపించే వ్యాధులు:**

దోమ కాటు వల్ల వచ్చే వ్యాధులు గురించి ఆయన వివరిస్తూ, మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, బోధ వ్యాధి, మెదడు వాపు వ్యాధి ప్రధానంగా దోమ కాటు వల్ల వస్తాయన్నారు. దోమలద్వారా కలిగే వ్యాధులను నివారించేందుకు ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు

**డెంగ్యూ వ్యాధికి ప్రధాన కారకం ఏడిస్ దోమ!**

డెంగ్యూ వ్యాధికి "ఏడిస్" దోమ కారణమని ఇంటి పరిసరాలలో నీరు నిల్వ లేకుండా జాగ్రత్త పడాలని, ఖాళీ డబ్బాలు, టైర్లు, కొబ్బరిబొండాలు, బకెట్లు సీసాల్లో, పూల కుండీలలోనూ, ఎయిర్ కూలర్స్ లోనూ, గుడ్లుపెట్టి దాని ద్వారా ఈ వ్యాధికి కారణం అవుతుందని అన్నారు. గుడ్లు పెట్టే ప్రాంతాన్ని ముందుగా ప్రజలు గమనించి వాటన్నిటినీ కూడా అక్కడి నుంచి తొలగించాలని, ప్రజలందరూ ఆరోగ్య స్వీయ రక్షణ పాటించాలని కోరారు. దోమ తెరలు అందరూ ఉపయోగించాలన్నారు.

**డెంగ్యూ నివారణకు వైద్య ఉద్యోగుల కృషి విశేషం!**

డెంగ్యూ వంటి దోమ ద్వారా సంక్రమించే వ్యాధులను అరికట్టేందుకు గాను ప్రతి శుక్రవారం డ్రై డే పాటిద్దాం... అంటూ గ్రామ గ్రామాన విస్తృత స్థాయిలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైద్య ఉద్యోగుల కృషి విశేషమని ఆయన పేర్కొన్నారు. ఈ డ్రై డే ముఖ్య ఉద్దేశ్యం గురించి ఆయన వివరిస్తూ ఆశా కార్యకర్తలు, ఆరోగ్యకార్యదర్శి వాలంటీర్లు బృందంగా ఏర్పడి గృహాలను సందర్శిస్తారన్నారు.

**పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులు దూరం!**

ప్రధానంగా పరిసరాల పరిశుభ్రతతోనే అనేక రకాల వ్యాధులు దూరం చేయవచ్చు. అదేవిధంగా, వ్యక్తిగత పరిశుభ్రతను పాటిస్తూ ప్రతి గృహములోని వాడని వస్తువులు మరియు నీటినిల్వలు చేయు డ్రమ్ములు, టబ్ లు వారానికోసారి శుభ్రం చేస్తూ పొడివాతావరణం పాటిస్తూ ఇంటిలోని పరిసరాలను పరిశుభ్రతను పాటించేలా వైద్య ఆరోగ్యశాఖ బృందాలు ప్రజలకు అవగాహన కలిగిస్తున్నారన్నారు. ఇళ్ళల్లోని ఫ్రిజ్ లను,కూలర్ లను కూడా శుభ్రం చేయుట ద్వారా దోమల వ్యాప్తిని అరికట్టవచ్చునని, గృహసముదాయల సమీపంలో నీటి నిల్వలు లేకుండా చూడాలని తద్వారా దోమలను నియంత్రించవచ్చుననే సంగతిని సమావేశాల ద్వారా ప్రజలను చైతన్యవంతం చేస్తుంటారని చెప్పారు.

పారిశుద్ధ్య సిబ్బందిచే ముందస్తు కిటక నియంత్రణ చర్యలు చేపట్టుట కూడా ఈ డ్రై డే కార్యక్రమంలో ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ అన్నింటికీ ప్రధానంగా ప్రజా చైతన్యమే కీలకమని, తద్వారా సమస్య పరిష్కారం అయ్యే అవకాశం ఉందని డాక్టర్ గంగాధరరావు వెల్లడించారు.

## జేఈఈ మెయిన్స్ లో ఆకాష్ బైజూస్ విద్యార్థుల ప్రతిభ

నెల్లూరు, ప్రజాపాలన ప్రతినిధి : ఎన్డీఏ విడుదల చేసిన జేఈఈ మెయిన్స్ – 2023 ఫలితాల్లో ఆకాష్ బైజూస్ విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు కైవసం చేసుకోవడం సంతోషంగా ఉందని ఆకాష్ బైజూస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారి అభిషేక్ మహేశ్వరి పేర్కొన్నారు. తమ విద్యార్థులు అశోక్ 99.40 పర్సంటైల్స్ను సాధించారని, అలాగే వి. సుశాంత్ 99.06 పర్సంటైల్స్ సాధించారన్నారు. జాతీయ స్థాయిలో ఈ ర్యాంకులు తమ కైవసం చేసుకోవడం గర్వకారణమన్నారు. ఎంతో కష్టతరమైన జేఈఈ ఫలితాల్లో తాము రూపొందించిన అకడమిక్ ప్రోగ్రామ్ ద్వారా సాధారణ విద్యార్థులకు కూడా అసాధారణ ప్రతిభావంతులుగా మారుతున్నారన్నారు. ప్రస్తుతం జాతీయస్థాయిలో మంచి ఫలితాలు సాధించిన వీరు రానున్న రోజుల్లో మరిన్ని ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు.

## స్పందనకు మూడు అర్జీలు.. తాసిల్దార్ శ్రీకాంత్ కేదార్నాథ్



పొన్నూరు మే15( ప్రజా పాలన ప్రతినిధి) :పొన్నూరు మండలం తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందన కార్యక్రమానికి 3 అర్జీలు అందినట్లు తాసిల్దార్ శ్రీకాంత్ కేదార్నాథ్ తెలిపారు. అనధికారికంగా గోడను నిర్మించారని, మరణ ధ్రువీకరణ పత్రం, నివేశన స్థలం కొరకు ఒకటి మొత్తం3 అర్జీలు అందినట్లు ఆయన తెలిపారు. సంబంధిత శాఖలకు పంపి సమస్యలు సత్వర పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో భవనం పద్మలీలతో పాటు ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ట్రాన్స్ఫార్మర్ దగ్ధం.. తప్పిన పెను ప్రమాదం



పొన్నూరు మే15( ప్రజా పాలన ప్రతినిధి) : పొన్నూరు పట్టణంలోని జిబిసి రోడ్డు తోటమ్మ తల్లి గుడి దగ్గర ఉన్న ట్రాన్స్ఫార్మర్ సోమవారం దగ్ధమైంది. మధ్యాహ్నం ట్రాన్స్ఫార్మర్ నుంచి పెద్దపెద్ద మంటలు రావడంతో ప్రజలు ఒక్కసారి ఉలిక్కిపడ్డారు. ఎప్పుడు రద్దీగా ఉండే ఈ ప్రాంతం మధ్యాహ్న సమయం కావడంతో ఎండ వేడిమికి ప్రజలు రాకపోకలు తగ్గాయి. దీంతో పెను ప్రమాదం తప్పింది. స్థానికులు విద్యుత్ శాఖ వారికి సమాచారం అందించారు.

## నరసరావుపేటలో హెచ్ డిఎఫ్ సి లిమిటెడ్ కొత్త కార్యాలయం

గుంటూరు, ప్రజా పాలన ప్రతినిధి మే 15: దేశంలోని ప్రముఖ గృహ రుణ సంస్థ అయిన హెచ్ డిఫ్ సి లిమిటెడ్ ఆంధ్రప్రదేశ్లోని నరసరావుపేటలో కొత్త కార్యాలయం తెరవడం ద్వారా తన ఉనికిని మరింత బలోపేతం చేసుకుంది. కొత్త కార్యాలయం చిరునామా హెచ్ డిఎఫ్ సి లిమిటెడ్, డో. నం. 11-23-1, వాగ్దేవి డిగ్రీ కాలేజి పక్కన, రామిరెడ్డిపేట, కెనరాబ్యాంకు లైను, నరసరావుపేట, పల్నాడుజిల్లా,.ఆంధ్రప్రదేశ్లో ఇది హెచ్ఎఫ్సీ లిమిటెడ్ వారి 24వ కార్యాలయం. ఇది నరసరావుపేట, చుట్టుపక్కల ప్రాంతాల వారు గృహరుణాలను పొంది, తమ కలల ఇళ్లు కొనుక్కునేందుకు ఉపయోగపడుతుంది. హెచ్ఎఫ్సీ లిమిటెడ్ తన గుంటూరు కార్యాలయాన్ని కొత్త ప్రాంగణంలోకి మార్చింది. కొత్త కార్యాలయం చిరునామా హెచ్ఎఫ్సీ లిమిటెడ్, ఏఆర్ఎం కాంప్లెక్స్, ఎస్ఆర్.నెం.139 ఏబీ, డో. నం. 133-28, అమరావతి రోడ్డు, నగరాలు గోరంట్ల, గుంటూరు.తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ప్రాంతీయ బిజినెస్ హెడ్ శ్రీ రాజన్ టాండన్ ఈ రెండు కార్యాలయాలను ప్రారంభించారు. నరసరావుపేట కార్యాలయాన్ని హెచ్ డిఎఫ్ సి లిమిటెడ్ సీనియర్ అధికారుల సమక్షంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా హెచ్ డిఎఫ్ సి లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ రేణుసూద్ కర్నాడ్ మాట్లాడుతూ, “నరసరావుపేట జిల్లా కేంద్రం. ఇక్కడ ఆర్థిక కార్యకలాపాలు ఇటీవల బాగా పెరిగినందున అభివృద్ధికి అపారమైన అవకాశాలుంటాయి, అలాగే నగరంలో ఇళ్లకు మంచి డిమాండు ఉంటుంది. ఈ కొత్త కార్యాలయం కస్టమర్లతో మా సంబంధాన్ని మరింత లోతుగా పెంపొందించుకోవడానికి మాకు సహాయపడుతుంది. ఇంటి రుణాలను సౌకర్యవంతంగా.. పొందడానికి వారికి ఉపయోగపడతుంది” అని చెప్పారు.

## ఐగ్రో పాఠశాలలో నాలుగు రోజులు హ్యాండ్ రైటింగ్ ఉచిత శిక్షణ విజయ వంతం




పల్నాడు జిల్లా. నరసరావుపేట మే 15. (ప్రజాపాలన ప్రతినిధి): ఐగ్రో అంతర్జాతీయ పాఠశాలలొ శుక్ర,శని,ఆది, సోమవారంలో నాలుగు రోజుల హ్యాండ్ రైటింగ్ శిక్షణా కార్యక్రమం సోమవారంతో విజయవంతముగా ముగిసింది. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ పల్లబోతుల వెంకట్ మాట్లాడుతూ 12 వ తేదీ నుండి 15 వ తేదీ వరకు కర్సివ్ హ్యాండ్ రైటింగ్ శిక్షణా కార్యక్రమం 75 మంది విద్యార్థులకు కాలిగ్రాఫర్ అయినటువంటి షేక్ జున్ను సాహెబ్, శ్రీమతి చాందినీ టీచర్ లు ప్రత్యేక శిక్షణ అందించారనీ పేర్కొన్నారు. హ్యాండ్ రైటింగ్ నేర్చుకోవడం ద్వారా, ఏకాగ్రత పెంపొందుతుందని, క్రమశిక్షణ అలవడుతుందని ముఖ్యంగా పరీక్షలలో మంచి మార్కులు తెచ్చుకోవడానికి దోహద పడుతుందన్నారు. తద్వారా అందరిలో ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని తెలియచేశారు. అలాగె కర్సివ్ హ్యాండ్ రైటింగ్ నేర్చుకోవడం ద్వారా పరీక్షలలో సమయం కలిసి వస్తుందని. తెలియచేశారు. మంచి చేతిరాత మానసిక స్థితిని తెలియజేస్తుందన్నారు. హ్యాండ్ రైటింగ్ లోని బేసిక్ స్ట్రోక్స్, రూల్స్ , మరియు 5 %ూ% ఫార్ములా గురించి విద్యార్థులకు జున్ను మాస్టర్ చెప్పడం జరిగిందన్నారు. స్ట్రోక్స్, సైజ్, స్లాంట్, స్పేస్, షేప్ ను గమనిస్తూ ప్రాక్టీస్ చేయాలని తెలియచేశారు. అదేవిధంగా విద్యార్థులకు, టెస్ట్ కండక్ట్ చేసి టాప్ 5 స్టూడెంట్స్ కు బహుమతులు అందజేశారు. ప్రత్యేక శిక్షణ ఇచ్చిన కాలిగ్రాఫర్స్ జున్ను మాస్టర్ కు, చాందిని టీచర్ లను శాలవలతో త్కరించారు.తమ యొక్క వేసవి సెలవులను కాదని నేర్పుతున్న వారిని,నేర్చుకుంటున్న విద్యార్థిని, విద్యార్థులకు ప్రత్యేక అభిందందనలు తెలియజేశారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఉపాధ్యాయులు పొన్నూరు శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు వేసవి సెలవులతో పాటు ప్రతిరోజు ఇంటిదగ్గర రోజుకు కనీసం ఒక అరగంట,గంట హ్యాండ్ రైటింగ్ కోసం సమయం కేటాయించాలని పేర్కొన్నారు. పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ ఎండ్లూరి చంద్రబాబు మాట్లాడుతూ వేసవి సెలవుల్లో విద్యార్థిని, విద్యార్థులు ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకునే సమయంలో, విద్యార్థుల తల్లిదండ్రులకు వేసవికాలం హ్యాండ్ రైటింగ్ శిక్షణా తరగతులు అని చెప్పగానే,వారు వెంటనే నాలుగు రోజులు సమయాన్ని కేటాయించి, అందుబాటులో ఉన్న విద్యార్థిని,విద్యార్థులు పాఠశాలకు వచ్చి హ్యాండ్ రైటింగ్ శిక్షణ తీసుకోవడం, పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులతో పాటు నాన్ టీచింగ్ సిబ్బందికి కావలసిన భోజనం వసతి కల్పించిన పాఠశాల యాజమాన్యానికి, ధన్యవాదాలు తెలియజేశారు.

## సాధారణ సర్వసభ్య సమావేశం



గోకవరం ప్రజా పాలన మే 15: మండల ప్రజా పరిషత్ లో సాధారణ సర్వ సభ్య సమావేశము ఈ నెల 17న బుధవారం . ఎంపీపీ సుంకర శ్రీవల్లీ అధ్యక్షతన. మండల ప్రజా పరిషత్ సమావేశము నిర్ణయించడమైనది. సదరు సమావేశమునకు. జగ్గంపేట శాసన సభ్యులు జ్యోతుల చంటిబాబు ముఖ్య అతిధిగా విచ్చేయుచున్నారు. ఈ సమావేశనికీ మండలములోని వివిధ శాఖల అధికారులతో అభివృద్ధి కార్యక్రమములపై సమీక్ష జరుగుతుందనీ తెలిపారు. కావున మండలములో వన్న ఎంపీటీసి సభ్యులు, గ్రామ పంచాయితీ సర్పంచులు తప్పనిసరిగా హాజరుకావలసినదిగా. ఎంపీపీ సుంకర శ్రీ వల్లి వీరబాబు కోరారు...

## ఆద్యంతం ఉత్కంఠ భరితంగా జాతీయ స్థాయి క్రికెట్ పోటీలు

### విజయం సాధించిన ఢిల్లీ ఎస్ ఎం కె ఎస్ పాంథర్స్



పర్చూరు, మే 15, ప్రజాపాలన : ఎమ్మెల్యే ఏలూరి సారథ్యంలో, ఏలూరి యూత్ స్పోర్ట్స్ కల్చరల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, పర్చూరు స్టేడియంలో జరుగుతున్న, జాతీయ స్థాయి క్రికెట్ పోటీలలో భాగంగా, రెండవ రోజు ఢిల్లీ ఎస్.ఎం.కె.ఎస్. పాంథర్స్, బుల్స్ ఒంగోలు జట్ల మధ్య, జరిగిన పోటీ ఆద్యంతం ఉత్కంఠ భరితంగా సాగింది. ఢిల్లీ ఎస్ ఎం కె ఎస్ పాంథర్స్ జట్టు టాస్ గెలిచి, బౌలింగ్ ఎంచుకుంది. ఒంగోలు బుల్స్ జట్టు వారు 18.5 ఓవర్లలో 148 పరుగులకు ఆల్ ఔట్ అయ్యారు.మొహమ్మద్ తహ 29బాల్స్ కు 6ఫోర్లు, 5సిక్స్ లు కొట్టి, 64 పరుగులు సాధించారు.పి.మనోహర్ 23బాల్స్ లో, 3 ఫోర్లు, 3 సిక్స్ లు కొట్టి, 40పరుగులు చేశారు.చాంద్ పాషా 19బాల్స్ లో, 7ఫోర్లు, 1సిక్స్ తో 38 పరుగులు తీశారు. అబిద్ అజీ రుద్ది 18బాల్స్లో, 4ఫోర్లు, 2 సిక్స్లతో 33 పరుగులు తీశారు. అచ్యుత్ 4 ఓవర్ల లో, 3 వికెట్స్ తీసి, 22పరుగులు సాధించాడు. 2.5 ఓవర్లలో 4వికెట్లు తీసి,11 పరుగులు సాధించి ఇమ్రాన్ నజీర్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా నిలిచారు. 3వికెట్ ల తేడాతో ఢిల్లీ ఎస్.ఎం.కె.ఎస్.పాంథర్స్ విజయం సాధించింది.

## సెయింట్ ఆన్స్లో ఈ నెల 17న దివీస్ లేబొ రేటరీస్ ఆఫ్ క్యాంపస్ సెలక్షన్స్



చీరాల, మే 15, ప్రజాపాలన : చీరాలలో ఈ నెల 17వ తేది బుధవారం “దివీస్ లేబరేటరీస్ “ వారు, ఆఫ్ క్యాంపస్ ప్లేస్ మెంట్ నిర్వహిస్తున్నట్లు, కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణా రావు ఒక ప్రకటనలో తెలియజేశారు. దివిస్ లేబరేటరీస్ వారి ఆఫ్ క్యాంపస్ సెలక్షన్స్ కు, బి.టెక్ మెకానికల్ ఇంజినీరింగ్, బి.ఫార్మసి, యమ్.ఫార్మసి, యం.యస్.సి, బి.యస్.సి (కెమిస్ట్రీ, మైక్రో బయాలజి, ఆర్గానిక్ కెమిస్ట్రీ, ఎనలిటికల్ కెమిస్ట్రీ) 2023 విద్యా సంవత్స రంలో, ఏ కళాశాలలో నైనా, పూర్తి చేసిన విద్యార్థులు అర్హులని, క్యాంపస్ సెలక్షన్స్, ఈ నెల 17 వ తేది బుధవారం ఉదయం 9 గంటలకు, సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి కళాశాలలోని రిక్రూట్ మెంట్ ఫెసిలిటి సెంటర్ నందు జరుగుతాయని, కళాశాల ప్రధాన అధ్యాపకులు డా.మొయిద వేణు గోపాల రావు తెలియజేశారు. ఈ క్యాంపస్ సెల క్షన్స్ కు, అర్హత కలిగిన విద్యార్థులు పాల్గొనాలని, అర్హతను బట్టి ఏడాది కి, రు.2.40లక్షల నుండి రు.2.88 లక్షల వార్షిక వేతనము ఉంటుం దని, ఈ ఇంటర్వ్యూకు హజరయ్యే విద్యార్థులు, వారి రెజ్యూమ్, యస్.యస్.సి, ఇంటర్, డిగ్రి, పి.జి మార్కుల లిస్టులు, ఆధార్ కార్డ్ జిరాక్స్, 3పాస్ పోర్ట్ కలర్ పోటోలతో హాజరు కావాలని, కళాశాల ప్లేస్మెంట్ ఆఫీసర్ యన్. పూర్ణచంద్రరావు తెలిపారు.

# సభా ప్రాంగణం వద్ద సిబ్బందికి సూచనలు చేస్తున్న ఎస్పీ వకుల్ జిందాల్

**బందోబస్తుకు వచ్చిన పోలీస్ సిబ్బంది**

**సిఎం సభకు ఏర్పాటు సిద్ధం**

**అధికార యంత్రాంగమంతా నిజం పట్నంలో**

**పోలీసుల ఆధీనంలో నిజంపట్నం**


**ఎండ తీవ్రత కారణంగా సమయం మార్చిన సీఎం**



బాపట్ల జిల్లా ప్రజా పాలన మే 15 : వైయస్సార్ మత్స్యకార భరోసా నాలుగో విడత కార్యక్రమాన్ని నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ నిజాంపట్నం మండలంలో ప్రారంభిస్తున్నారు. ఇప్పటికే జిల్లా కలెక్టర్ రంజిత్ భాష సీఎం సభకు కావలసిన ఏర్పాట్లు సిద్ధం చేశారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసి ఇటువంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా ప్రణాళిక రూపొందిస్తున్నారు. మంగళవారం ఉదయం ముఖ్య మంత్రి తాడేపల్లి నుంచి హెలికాప్టర్ ద్వారా నిజాంపట్నం కు 9:30 గంటలకు చేరుకుంటారు. 10:10 నిమిషాలకు హెలిప్యాడ్ నుంచి ప్రత్యేక వాహనంలో సభా ప్రాంగణం కు చేరుకుంటారు. 10:30కు వైఎస్ఆర్ మత్స్యకార భరోసా కార్యక్రమం ప్రారంభమవుతుంది. 11:45 కు ముగింపు జరుగుతుంది. అక్కడనుండి పది నిమిషాల్లో హెలిప్యాడ్ కు చేరుకుంటారు. అనంతరం జిల్లా నాయకులతో అరగంటసేపు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. మీటింగ్ అనంతరం తాడేపల్లి కి చేరుకుంటారని అధికారులు అధికారులు తెలిపారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ 11:45 కి సమావేశాన్ని ముగించేయాలని ఆదేశాలు చేయడంతో అధికారులు ఏర్పాట్లన్నీ పూర్తి చేశారు. సుమారు 500 బస్సుల ద్వారా జిల్లా నలుమూలల నుండి 30 వేల మంది వరకు జనాభాను సేకరించే పనులు పార్టీ నాయకులు నిమగ్నమయ్యారు. సభకు వచ్చిన ప్రజలకు ఎటువంటి అనారోగ్య సమస్య రాకుండా వడదెబ్బ తగలకుండా అన్ని విధాల చర్యలు తీసుకుంటున్నామని అధికారి యంత్రాంగం తెలుపుతుంది. ప్రధానంగా అధిక సంఖ్యలో వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచి ఓఆర్ఎస్, మంచినీరు,కావలసిన మందులను సభా ప్రాంగణం వద్ద ఉంచామని ఎవరికి ఎటువంటి సమస్య తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని అధికారులు తెలుపుతున్నారు.

**త్వరగానే ముగింపు**

అధిక ఎండ ఉష్ణోగ్రత నమోదవుతున్న నేపథ్యంలో త్వరగానే వైయస్సార్ మత్స్యకార భరోసా కార్యక్రమాన్ని ముగింపు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగా జిల్లా కలెక్టర్, సంయుక్త కలెక్టర్,ఎస్పీలతో సైతం నిజంపట్నంలోని ఉండి ఏర్పాట్లు చూసుకుంటున్నారు. ఎక్కడ ఎటువంటి సమస్యలు తలెత్తకుండా పర్యవేక్షణ చేస్తున్నారునిజంపట్నం లో ముఖ్యమంత్రి హెలిపాడ్ వద్ద నుంచి సభా ప్రాంగణం వరకు ఉన్న పరిసర ప్రాంతాలను ఇప్పటికే పోలీసులు ఆధీనంలోకి తీసుకున్నారు. ఏటువంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ప్రత్యేకంగా పర్యవేక్షణ చేస్తున్నారు. ముఖ్యమంత్రి ప్రధాన భద్రత అధికారి సీఎం సభ ప్రాంగణం వద్ద వివిధ అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ ద్వారా అనుమతులు ఉన్న పేర్లను వరకే సభా ప్రాంగణం పైకి అనుమతిస్తామని అనుమతి లేని వ్యక్తులు సభా ప్రాంగణం వద్దకు వచ్చిన అనుమతించమని చెప్పారు.



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

మంగళవారం 16, మే 2023

## లౌకిక శక్తులకు నూతనోత్సాహం

నిస్సందేహంగా ఇది మతతత్వంపై, అవినీతిపై ప్రజలిచ్చిన తీర్పు. కాంగ్రెస్ నాయకత్వం అనైక్యత నుంచి బయటపడటానికి చాలా కసరత్తు అవసరమైంది. అలాగే గతవారం చెప్పుకున్నట్టు మతపరమైన సమీకరణలను సంతృప్తి పర్చే బదులు సమస్యల పరిష్కారం ప్రజలకు రాయితీలే వాగ్దానాలుగా కాంగ్రెస్ ప్రణాళిక విడుదల చేసింది. అదే ప్రజలను ఆకర్షించింది. ఆదరణ పొందింది. ధరల పెరుగుదల, నిరుద్యోగం, ట్రాఫిక్ సమస్యలు, శాంతిభద్రతలు ప్రతిదీ ప్రజల ఆగ్రహానికి కారణమైంది. బిజెపి అమితోత్సాహంతో ముందుంచిన వివాదాస్పద అంశాలు ప్రజలలో ఉద్వేగం పెంచలేకపోయాయి. అలా అని ఒక్కసారిగా కర్ణాటక లౌకిక విధానమే తీసుకుందని కాదు. మతతత్వ ఘర్షణలు, వివాదాలు, విద్వేష వాదనలకు మాత్రం తావు లేదని చెప్పింది. కర్ణాటక శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ అఖండ విజయం సాధించింది. ఈ విజయం ప్రత్యేకత ఏమంటే ఇంతవరకూ గత ముప్పై ఐదేళ్లలో ఏ పార్టీ కూడా రాష్ట్రంలో ఇంత పెద్ద విజయం అందుకున్న దాఖలాలు లేవు. 1989లో వీరేంద్ర పాటిల్ నాయకత్వంలో కాంగ్రెస్ 43.76 శాతం ఓట్లతో 178 స్థానాలు సాధించింది. 1999లో 40.84 ఓట్లతో 132 సీట్లు, 2013లో 36.6 శాతంతో 122 సీట్లు పొందింది. ఇప్పుడు 136 స్థానాలు వచ్చాయంటే రాష్ట్రాన్ని పాలిస్తున్న బిజెపి ఎంత ఘోరంగా ఓడిపోయిందో దానిపై ప్రజల వ్యతిరేకత ఏ స్థాయిలో వుందో తెలుస్తుంది. అదే బిజెపి సంగతి చూస్తే ఇంతవరకూ ఒక్కసారి కూడా పూర్తి మెజార్టీ తెచ్చుకోలేదు. ఎప్పుడూ మైనార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ఇతర పార్టీల వారిని చేర్చుకోవడం ద్వారానే గట్టెక్కిన పరిస్థితి. జెడిఎస్ మాత్రం దేవెగౌడ నాయకత్వంలో 1994లో 33.54 శాతం ఓట్లతో 115 స్థానాలు తెచ్చుకున్నది. కాని తర్వాత నుంచి దాని బలం క్షీణించి తృతీయ పక్షంగానే పరిణామాలను ప్రభావితం చేయగలిగింది. అదే బిజెపిని తీసుకుంటే యెడియూరప్ప నాయకత్వంలో 2004లో 79 స్థానాలు, 2008లో 110 స్థానాలు, 2018లో 104 స్థానాలు మాత్రమే తెచ్చుకోగలిగింది. అయినా జెడిఎస్ అవకాశవాద కలయిక కారణంగా అధికారం చేయగలిగింది. వరుస ఫిరాయింపులను ప్రోత్సహించడమే గాక పార్టీ మారిన వారందరినీ మంత్రులను చేసి గట్టెక్కగలిగింది. వారిని ఆ తర్వాత రాజీనామా చేయించి గెలిపించుకోవడం గొప్పగా చెప్పుకుంది. ఈ అవకాశం కోసం బిజెపి నేరుగా గాలి జనార్ధనరెడ్డి మైనింగ్ మాఫియాకు వత్తాసునిచ్చింది. మంత్రులను చేసింది. దక్షిణ భారతంలో బిజెపి అధికారంలోకి వచ్చిన ఒకే ఒక రాష్ట్రం వెనక రాజకీయ నేపథ్యం ఇలా వుంది. మధ్యలో గాలి, యెడియూరప్పలపై కేసులు, అరెస్టులు వంటి పరిణామాలు చాలా జరిగాయి. యెడియూరప్ప స్వంత పార్టీ పెట్టుకుని మళ్లీ తిరిగి వచ్చి చేరడం ఒకటైతే గాలి ఇప్పుడు వేరు కుంపటి పెట్టారు. కర్ణాటక అధికారం కోసం బిజెపి మత రాజకీయాలను ప్రోత్సహించడం, యెడియూరప్ప కుల రాజకీయాలను పెంచడం అందిరికీ తెలుసు. ఆర్థిక, రాజకీయ, పాలనాపరమైన అవినీతికి ప్రతీకగా ఆయన నడిపిన రాజకీయాల చరిత్ర అంతగా తెలియదు. ఎందుకంటే లింగయాత్‌లను సమీకరించి గెలిపించడవే గొప్పగా ప్రచారమవుతుంటుంది. అంతకంటే దారుణమైంది మత రాజకీయాలను రెచ్చగొట్టడం. హిందూత్వ విద్వేష రాజకీయాలకు ప్రవేశం కల్పించడం. వాటివల్ల కర్ణాటక రాజకీయాల స్వరూపమే మారిపోయింది. హిందూ ముస్లిం తగాదాలు, ప్రార్థనా స్థలాల వివాదాలు, టిప్పు తదితరుల చరిత్రలు తిరగదోడి వివాదాలు పెంచడం, గౌరీ లంకేశ్, కల్బుర్గి వంటి వారి హత్యలు, శ్రీరామ్ సేన వంటి వాటితో ప్రేమికులపై దాడులు చేయడం ఒకటేమిటి అదివరకు కర్ణాటకకు తెలియని దారుణాలెన్నిటికో బిజెపి కుటిల వ్యూహాలు కారణమైనాయి. ఈ మధ్యలో మళ్లీ యెడియూరప్ప వ్యక్తిగత రాజకీయ పేరాశలు, కార్పొరేట్ శక్తుల ప్రాబల్యం, కబ్జాలకు కర్ణాటక చిరునామాగా మారింది. రాజకీయ అవసరాల కోసం బిజెపి ఢిల్లీ నేతలు ఈ పోకడలకు వంత పాడారు. ఈ విధంగా మతతత్వ రాజకీయాలు రాష్ట్రాన్ని కల్లోలితం, కలుషితం చేశాయి. ఇందుకు ప్రతిగా ఇస్లామిక్ తీవ్రవాదం కూడా ప్రవేశించింది. ప్రశాంత పారిశ్రామిక సాంకేతిక నగరమైన బెంగళూరు అభద్రతలకు నిలయమైంది. కాంగ్రెస్‌కు ప్రత్యర్థిగా వుండిన జనతాదళ్ దాని తదుపరి రూపాలైన జెడిఎస్ వంటివి కూడా అవకాశవాదానికి పాల్పడ్డం ఈ కుట్రలకు ఊపిరిపోసింది. ప్రధానిగా దేశానికి దేవెగౌడను అందించిన జనతాదళ్ పరివారం ఉత్తరోత్తరా జెడిఎస్ రూపంలో కాంగ్రెస్, బిజెపిల మధ్య దోబూచులాటకు కారణమైంది. 2014లో మోడీ రాజకీయం మొదలైనాక కర్ణాటకలో దాన్ని తీవ్ర రూపంలో అమలు చేయడంతో పరిస్థితి మరీ దిగజారింది. 2023 ఎన్నికలలో బజరంగ్‌దళ్ నిషేధం ఆధారంగా ప్రచారం ముందుకు తేవడం మోడీ సభల్లో అదే నినాదం కావడం ఇందుకు పరాకాష్ట. దీనికి ముందు హిజాబ్ వివాదం, టిప్పుసుల్తాన్ ప్రతిదీ సమస్యాత్మకమైంది. ఇలాంటి నేపథ్యంలోనే 2023 ఎన్నికల తీర్పు విలక్షణమైందిగా చెప్పవలసి వస్తున్నది. సర్వేలు, ఒపీనియన్ పోల్స్, ఎగ్జిట్ పోల్స్ అన్నిటిలోనూ దాదాపుగా కాంగ్రెస్ పెద్ద పార్టీగా చూపించినా వాస్తవంగా వున్న ఆధిక్యతను చెప్పడానికి బిజెపి భయమే ఆటంకమైంది. ఇప్పుడు ఫలితాలు చూస్తే అసాధారణ విజయంగా గోచరిస్తున్నది. నిస్సందేహంగా ఇది మతతత్వంపై, అవినీతిపై ప్రజలిచ్చిన తీర్పు. కాంగ్రెస్ నాయకత్వం అనైక్యత నుంచి బయటపడటానికి చాలా కసరత్తు అవసరమైంది. అలాగే గతవారం చెప్పుకున్నట్టు మతపరమైన సమీకరణలను సంతృప్తి పర్చే బదులు సమస్యల పరిష్కారం ప్రజలకు రాయితీలే వాగ్దానాలుగా కాంగ్రెస్ ప్రణాళిక విడుదల చేసింది. అదే ప్రజలను ఆకర్షించింది. ఆదరణ పొందింది. ధరల పెరుగుదల, నిరుద్యోగం, ట్రాఫిక్ సమస్యలు, శాంతిభద్రతలు ప్రతిదీ ప్రజల ఆగ్రహానికి కారణమైంది. బిజెపి అమితోత్సాహంతో ముందుంచిన వివాదాస్పద అంశాలు ప్రజలలో ఉద్వేగం పెంచలేకపోయాయి. అలా అని ఒక్కసారిగా కర్ణాటక లౌకిక విధానమే తీసుకుందని కాదు. మతతత్వ ఘర్షణలు, వివాదాలు, విద్వేష వాదనలకు మాత్రం తావు లేదని చెప్పింది. బజరంగ్‌దళ్ నిషేధం అంటే ఆంజనేయుడిపై నిషధమేనన్నట్టు ప్రచారం చేస్తే ప్రజలు కొట్టుకుపోలేదు. వాస్తవంలో దీనికి వ్యతిరేకంగా సమీకరణ జరుగుతుందని కూడా కాంగ్రెస్ వ్యూహాత్మక ఆలోచన చేసి ఫలప్రదమైంది. స్థానిక బిజెపి నేతలు, మంత్రులు కూడా ప్రతిష్ట కోల్పోయిన పరిస్థితులలో ప్రచారానికి ప్రధాని మోడీనే ఏకైక ప్రచారకుడుగా తిరగాల్సి వచ్చింది. అయినా ఘోరమైన ఓటమి తప్పలేదంటే మోడీ జనాకర్షణ పరిమితులు కూడా స్పష్టమైనాయి. కాంగ్రెస్ ముక్త భారత్ అంటూ నిరంతరం మాట్లాడుతుండగా వాస్తవంలో బిజెపి ముక్త దక్షిణ భారత్ అవతరించింది (పాండిచ్చేరి మినహా). దక్షిణాదిన కేరళ, తమిళనాడు, ఎ.పి, తెలంగాణ రాష్ట్రాలలో బిజెపి కాలూనడం పెద్ద రాజకీయ సవాలుగా తయారైంది. ఉత్తర భారతంలో విజయం చేకూర్చిన హిందూత్వ నమూనా రాజకీయాలు దక్షిణాన చెల్లబోవని తేటతెల్లమైంది. మొన్ననే సుప్రీం కోర్టు ఢిల్లీ, మహారాష్ట్ర పరిణామాలపై ఇచ్చిన తీర్పు కూడా కేంద్రం పెత్తనానికి చివాట్లు పెట్టింది. నిజానికి ఆ జాబితాలో కర్ణాటక కూడా ఒకటిగా వుండేది. ఇక్కడ నేరుగా ప్రజలే తమ తీర్పుతో మర్చిపోలేని పాఠం నేర్పారు.

# కర్ణాటక ఫలితాలు కనువిప్పు కలిగిస్తాయా ?



ప్రజల జీవన విధానాన్ని ప్రశ్నార్థకంగా మారుస్తున్న కేంద్ర బీజేపీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో దాదాపు అన్ని ఎగ్జిట్ పోల్స్ అంచనా వేసినట్టే కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మెజార్టీ సాధించింది. ఎగ్జిట్ పోల్స్ అంచనాలను దాటి కాంగ్రెస్ పార్టీ 136 స్థానాల్లో విజయం సాధించింది. కేంద్ర బీజేపీ ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కార్పొరేట్ శక్తులకు లబ్ధి చేకూర్చే విధంగా అనేక సంస్కరణలు తీసుకువచ్చారు. ప్రభుత్వ రంగ సంస్థలను అప్పనంగా కార్పొరేట్ శక్తుల చేతులలో బంది చేస్తున్న దుర్మార్గపు ప్రభుత్వం బీజేపీ నరేంద్రమోదీ ప్రభుత్వం, ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ప్రజలను మోసగించారు. ఉద్యోగాలు కల్పన, ఉపాధి భ్రాంతి గానే మిగిలిపోయింది. ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇండ్ల నిర్మాణానికి ఆర్థిక సాయం ఎంత మందికి చేశారు. నోట్ల రద్దు ద్వారా అవినీతి సొమ్మంతా ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి రూ. 15 లక్షలు అకౌంట్ లో వేస్తానన్న మోదీ ఇప్పటికీ ఎంతమంది అకౌంట్లలో రూ. 15 లక్షలు వేశారు. వచ్చే అన్ని రాష్ట్రాల శాసనసభ 2024 పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు ఎండ కట్టడానికి ఇప్పటి నుండి ప్రజలంతా ఏకం కావాలి. దేశంలో నిరుద్యోగం పెరిగి, ప్రజల ఆదాయ వనరులు తరుగుతున్నాయి. ధరలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ప్రజల కోసం కేంద్ర ప్రభుత్వం పెట్టిన ఖర్చు, కేటాయింపులు పడిపోతున్నాయి. రైతులు, ఇతర అన్ని తరగతుల్లో ఆత్మహత్యలు పెరుగుతున్నాయి. ప్రజల అప్పులు పెరుగుతున్నాయి. శత కోటీశ్వరుల అప్పులు రద్దు అవుతున్నాయి.వేళ్ళ మీద లెక్క పెట్టగలిగిన సంఖ్యలో ఉన్న కుబేరుల సంపద అంతులేకుండా పెరుగుతున్నది ఎవరి మద్దతుతో ఇలా జరుగుతున్నది అనే సత్యం ప్రజలు తెలుసుకుంటున్నారు. మోడీ ప్రభుత్వం రాఫెల్ కుంభకోణం రూ. 68 వేల కోట్ల విలువైన రాఫెల్ యుద్ధ విమానాల కొనుగోలుకు సంబంధించి రెండు ప్రభుత్వాల మధ్య కుదిరిన ఒప్పందంపై పెద్దఎత్తున అవినీతి, మనీ లాండరింగ్, ఆశ్రిత వక్షపాతం, అక్రమాలు, పన్నుల మాఫీల ద్వారా అనుచిత లబ్ధి వంటి ఆరోపణలు వెలువడ్డాయి. రక్షణ పరికరాల సమీకరణ పద్ధతి (డిపిపి) కింద 126 రాఫెల్ యుద్ధ విమానాలను సమకూర్చుకునేందుకు ఫ్రాన్స్‌తో ఒప్పందం కుదిరింది. డసాల్ట్ నుండి హెచ్.ఎ.ఎల్ కు సాంకేతికతను బదిలీ చేసుకుని, దానితో వీటిలో 108 విమానాలను భారత్‌లో బెంగళూరుకు చెందిన హిందూస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్.ఎ.ఎల్) తయారుచేసి ఇచ్చేలా కూడా అంగీకారం కుదిరింది. ఒప్పందాన్ని కాదని ఆనాడు మోడీ తాజాగా ఒప్పందాన్ని ప్రకటించడం వివాదాస్పదమైంది. ప్రధాని మోడీ ఆనాడు ఫ్రాన్స్ పర్యటనలో ప్రకటించిన ఒప్పందంలో అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ ఏరో స్పేస్ భాగస్వామ్యాన్ని అకస్మాత్తుగా ప్రవేశపెట్టారు. ఏరోనాటిక్స్‌లో రిలయన్స్ కంపెనీకి అప్పటికి ఎలాంటి అనుభవం లేదు. పైగా రిలయన్స్ కంపెనీ ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నది, ఇటువంటి ప్రాజెక్టుకు అవసరమైన మౌలిక సదుపాయాలు కూడా లేదు. డసాల్ట్ కు, ఏవియేషన్ రంగంలో ఎలాంటి అనుభవం లేని రిలయన్స్ ఏరో స్పేస్‌కు మధ్య అకస్మాత్తుగా ఒప్పందం కుదరడం, పైగా భారత్‌లో పాలక వర్గంతో అనిల్ అంబానీకి వున్న సాన్నిహిత్యాన్ని దృష్టిలో పెట్టుకుంటే ఈ ఒప్పందం చుట్టూ అనేక ఆరోపణలు అలుముకుంటున్నాయి. ఛత్తీస్‌గఢ్‌లో యూపీఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కొన్ని బొగ్గు బ్లాకులను అభివృద్ధి చేసి, బొగ్గు తవ్వేందుకు ప్రభుత్వ, ప్రైవేటు కంపెనీలకు లైసెన్సులు ఇచ్చింది. ఈ లైసెన్సుల జారీపై ఆరోపణలు రావడంతో సుప్రీంకోర్టు 2014లో వాటన్నింటినీ రద్దు చేసింది. అప్పుడే అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం, గనుల అభివృద్ధి, ఖనిజాన్ని వెలికితీయడానికి లైసెన్సులు జారీ చేసే అంశంపై 2015లో కొత్త చట్టం తెచ్చింది. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఛత్తీస్‌గఢ్‌లోని పర్సా, కంటా బొగ్గు బ్లాకుల లైసెన్సులు కూడా రద్దయ్యాయి. కానీ, వాటిల్లో బొగ్గు తవ్వుకొనేందుకు నరేంద్రమోదీ ప్రభుత్వం అదానీ గ్రూప్‌నకు అనుమతి ఇచ్చింది. ఆర్‌ఆర్‌బీయూఎన్‌ఎల్‌కు 25 శాతం వాటా దక్కగా, ఏఈఎల్‌కు ఏకంగా 75 శాతం వాటా దక్కింది. ఇది పూర్తిగా చట్టవిరుద్ధం. వాటాలు తల్లక్రిందులు కావటంతో ఈ జాయింట్ వెంచర్‌పై రాజస్థాన్ ప్రభుత్వానికి దక్కాల్సిన యాజమాన్య హక్కులు అదానీ గ్రూప్ చేతుల్లోకి వెళ్లిపోయాయి. కోల్ ఇండియా నిబంధనల ప్రకారం దేశంలోని థర్మల్ విద్యుత్తు కేంద్రాల్లో క్యాలరిఫిక్ విలువ 2,200 కిలోక్యాలరీల కనిష్ట స్థాయివరకు ఉన్న బొగ్గును కూడా వినియోగించవచ్చు. కానీ, ఆర్‌ఆర్‌బీయూఎన్‌ఎల్, ఏఈఎల్ మధ్య కుదిరిన ఒప్పందంలో ఈ విలువను ఏకంగా 4 వేల కిలో క్యాలరీలు పెంచేశారు. అంటే పర్సా, కంటా గనుల్లో తవ్విన బొగ్గులో క్యాలరిఫిక్ విలువ 4 వేల కిలోక్యాలరీలకంటే ఎక్కువ ఉన్న నాణ్యమైన బొగ్గునే వినియోగించాలి. అంతకంటే తక్కువ ఉన్న బొగ్గును ఆర్‌ఆర్‌బీయూఎన్‌ఎల్ తన ప్లాంట్లలో వినియోగించకుండా తిరస్కరించవచ్చు. ఈ ఒప్పందం వెనుక అదానీ గ్రూప్‌నకు ఆయాచిత ప్రయోజనం కల్పించే దురుద్దేశమే. ఆర్‌ఆర్‌బీయూఎన్‌ఎల్ తిరస్కరించిన బొగ్గులో 25 శాతాన్ని ఏఈఎల్ ఉచితంగా తీసుకొని వేరే పవర్‌ప్లాంట్లకు విక్రయించుకోవచ్చని జాయింట్ వెంచర్ నిబంధనల్లో పొందుపర్చారు. ఈ రెండు బ్లాకుల్లో వెయ్యి మిలియన్ టన్నుల బొగ్గును వెలికితీయాలని ఈ కంపెనీల లక్ష్యం. అంటే మొత్తం బొగ్గులో 25 శాతం అంటే.. 250 మిలియన్ టన్నుల బొగ్గును అదానీ గ్రూప్ ఉచితంగా పొంది, తనకు ఇష్టం వచ్చిన కంపెనీలకు అమ్ముకోవచ్చు. దానివల్ల వచ్చే ఆదాయంలో పైసా కూడా ఆర్‌ఆర్‌బీయూఎన్‌ఎల్‌కు ఇవ్వాల్సిన పనిలేదు. అంటే అదానీ గ్రూప్ ఉచితంగా లభించే 25 శాతం బొగ్గుతోనే రూ.లక్ష కోట్లు సంపాదించుకొనే అవకాశం లభించింది. గతంలో గోదావరిఖని పర్యటనకు వచ్చిన సందర్భంగా సింగరేణి బొగ్గు బ్లాకులను వేలం వేసే ప్రసక్తే లేదని ప్రకటించిన మోదీ నేడు వేలానికి సిద్ధమవుతున్నారు. దేశంలో ఢిల్లీ లిక్కర్ స్కాం కేసు ప్రకంపనలు సృష్టిస్తోంది. అటు ఢిల్లీలో మొదలై ఇటు రెండు తెలుగు రాష్ట్రాలను ఓ ఊపు ఊపేస్తుంది ఈ కేసు. అందులో తన పాత్ర ఉందంటూ తెలంగాణ సీఎం కేసీఆర్ కుమార్తె కల్వకుంట్ల కవితపై పెద్ద ఎత్తున ఆరోపణలు రావటం, ఇప్పటికే వైసీపీ యంపీ విజయసాయి రెడ్డి అల్లుడు మరో ఎంపీ కుమారుడు మాగుంట రాఘవ, ఢిల్లీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియాతో సహా పలువురిని జైల్లో పెట్టారు. కవిత ఐదు విడతలుగా ఈడీ విచారణ హాజరుకావడం ఆసక్తికరంగా మారింది. దేశ రాజధాని అయిన ఢిల్లీలో మద్యం దుకాణాలు మొదట ప్రభుత్వ ఆధీనంలో ఉండేవి. వాటిని ప్రైవేటుకు అప్పగిస్తూ 2020 సెప్టెంబర్‌లో ఆప్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందులో పెద్ద స్కాం జరిగిందని అనుమానిస్తూ అసలు ఏం జరిగిందన్నది రూట్ లెవల్ నుంచి విచారణ చేయటం మొదలు పెట్టింది. పలువురు రాజకీయ, పారిశ్రామిక వేత్తలపై దాడులు నిర్వహించింది. లిక్కర్ స్కాంకు మూలాలు హైదరాబాద్‌లోనే ఉన్నట్టు సీబీఐ, ఈడీ వెల్లడించింది. పలుమార్లు దాడులు చేసి విచారణ జరిపి మనీశ్ సిసోడియా తో సహా మొత్తం 11 మందిని అధికారులు అరెస్ట్ చేశారు. మరోవైపు ఈ కేసులో కవితకు కూడా భాగస్వామ్యం ఉందన్న విషయాన్ని సీబీఐ, ఈడీ వెల్లడించింది. సౌత్ గ్రూప్ నుంచి రూ.100 కోట్ల ముడుపులు చేతులు మారినట్టు ఈడీ ఆరోపించింది. పన్నెండు సంవత్సరాల క్రిందట జన్ లోక్ పాల్ బిల్లు పెట్టడానికి అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించడానికి ప్రధాన భూమిక పోషించిన ప్రముఖ గాంధేయవాది అన్నా హజారే గారి ప్రియ శిష్యులే నేడు లిక్కర్ స్కాములో ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. సామాన్య మదుపరుల ఆస్తులు లక్షల కోట్లు ఆవిరవుతున్న, ఎల్ఐసి, బ్యాంకింగ్ రంగం కుదేలవుతున్న జాయింట్ పార్లమెంటరీ కమిటీకి ప్రతిపక్షాలు పట్టుబట్టినా ప్రభుత్వం చలనం లేదు. భారత రెజ్లింగ్ సమాఖ్యలో లైంగిక వేధింపులు కలకలం రేపుతున్నాయి. మహిళా రెజ్లర్లపై అధ్యక్షుడితో పాటు ట్రెయినర్లు లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారని గత నెల రోజులుగా ఢిల్లీలో నిరసన తెలియచేస్తున్నారు. గతంలో వచ్చిన ఆరోపణలపై కమిటీ వేశారు. నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకూ ఆ నివేదికను కేంద్ర ప్రభుత్వం బహిర్గతం చేయలేదు. లైంగిక వేధింపుల ఆరోపణలపై కమిటీ తన నివేదికను సమర్పించడానికి ఎంత సమయం పడుతుందని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. బ్రిజ్‌భూషణ్‌పై పోలీసులకు ఫిర్యాదు చేశారు అతడిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కోరుతున్నా ప్రభుత్వం పట్టించుకోలేదు అర్ధరాత్రి మద్యం తాగి పోలీసులు దాడి చేశారు. మహిళా రెజ్లర్ల పట్ల వ్యవహరించిన తీరు సభ్య సమాజం ఖండించాలి. ఇది నిజంగా సిగ్గుచేటు, బేటీ బచావో అనేది కేవలం ఓ బూటకం అని అర్థమైపోయింది . ఇటీవలి సంవత్సరాలలో, బిజెపి మతపరమైన ఉద్రిక్తతలను నిర్వహించడం, మానవ హక్కులు మరియు సామాజిక న్యాయ సమస్యల పట్ల దాని విధానం ఆర్థిక అభివృద్ధి తో సహా అనేక అంశాలలో విమర్శలను ఎదుర్కొంది. బిజెపి హిందూ జాతీయవాద ఎజెండాను ప్రోత్సహిస్తోంది, ఇది భారత రాజ్యాంగంలో పొందుపరచబడిన లౌకిక బహువచన విలువలు బలహీనపరుస్తుందని మేధావులు హెచ్చరిస్తున్నారు. మహిళలపై హింస వేధింపుల సంఘటనలుతో సహా మహిళల హక్కులకు సంబంధించిన సమస్యలపై పార్టీ విమర్శలను ఎదుర్కొంది. గత వారంలో పలు లైంగిక అకృత్యాలకు పాల్పడ్డ సీరియల్ రేపిస్ట్ ప్రవాస బీజేపీ అధ్యక్షుడు బాలేష్ ధంఖర్ ని ఆస్ట్రేలియా పోలీసులు అరెస్టు చేశారు. తన ఆస్ట్రేలియా పర్యటనలో ప్రధాని నరేంద్ర మోడీతో సన్నిహితంగా సంభాషించడానికి బాలేష్ ధంఖర్ అనుమతించ బడ్డాడు . 43 ఏళ్ల డేటా నిపుణుడు బాలేష్ ధంఖర్ తన ఇంట్లో ఐదుగురు కొరియన్ మహిళలకు మత్తుమందు ఇచ్చి అత్యాచారం చేసినందుకు దోషిగా నిర్ధారించబడ్డాడు. అతను తన దాడులు, వీడియో సాక్ష్యాలను పరిశీలించినప్పుడు జ్యూరీ సభ్యులను మెలికలు పెట్టే చర్యలను కూడా రికార్డ్ చేశాడు, 2018లో, ధంఖర్ సిడ్నీ సెంట్రల్ బిజినెస్ డిస్ట్రిక్ట్‌లోని తన స్టూడియో అపార్ట్‌మెంట్‌లో నలభై మంది మహిళలను అత్యాచారం చేసాడు. తనపై వచ్చిన 39 అభియోగాలలో ప్రతిదానిపై జ్యూరీ దోషిగా తీర్పులు ఇవ్వడానికి సహాయపడే వీడియోలు బహిర్గతం చేసింది. భారత రాజ్యాంగాన్ని దానిలో పొందుపరచబడిన స్వేచ్ఛను కించపరచడం గురించి పెద్దగా ఆలోచించరు పౌర నియమాలు నిబంధనలను ఉల్లంఘిస్తూ చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవడానికి తహతహలాడుతున్నారు. ఈ సమాంతర శక్తి యొక్క అనేక రకాలు, ఎటువంటి కార్యనిర్వాహక చట్టబద్ధమైన అధికారం లేకుండా, శిక్షార్హత లేకుండా వీధుల్లో పాలన సాగిస్తున్నాయి, కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ ని యం.పి గా అనర్హుడ్ని చేసి రాక్షసానందం పొందుతున్నారు. సామాన్య మదుపరుల డబ్బు లక్షల కోట్లు ఆవిరవుతున్న, దానికి కారణమైన అదానీ పై జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేయకుండా కార్పొరేట్ ఎగవేతదారులకు రక్షణగా నిలుస్తున్నారు. భారత ప్రజాస్వామ్యం గత దశాబ్ద కాలంగా కల్లోల పరిస్థితులు ఎదుర్కొంటోంది. ఇది నిస్సందేహంగా దేశంలోని మీడియాపై ప్రభావం చూపింది. మీడియా పరిస్థితి గురించి అర్థవంతమైన చర్చలు లేకపోవడం గత దశాబ్దంలో స్థిరమైన దృగ్విషయంగా మిగిలిపోయింది. మీడియా స్వేచ్ఛ పై పౌర సమాజం మౌనం వహించడం భారతదేశం వంటి ప్రజాస్వామ్యంలో మీడియా పోషించగల పాత్రను రాజీ చేసింది. మీడియా యొక్క రాజకీయ పక్షపాతం, స్వతంత్ర జర్నలిజం లేకపోవడం పౌర సమాజంలోని అనేక వర్గాల నుండి ఎటువంటి ప్రతిస్పందనను ఆకర్షించలేదు. కఠోర రాజకీయ పక్షపాతం, భూస్వామ్య, మతపరమైన శక్తులతో అనుబంధం సమకాలీన కాలంలో భారతదేశంలోని పౌర సమాజ స్వభావాన్ని నిర్వచిస్తుంది. దేశంలో మీడియా వంటి ప్రజాస్వామ్య సంస్థలు క్షీణించడం పట్ల పౌర సమాజం లోని వర్గాలు ఉదాసీనత చూపడం ఈ దౌర్భాగ్యానికి ప్రధాన కారణం గా భావించవచ్చు. బీజేపీ పెట్టిన అన్ని ప్రజా వ్యతిరేక బిల్లులకు తెలుగుదేశం, వైఎస్సార్సీపీ ప్రత్యక్ష మద్దతు తెలిపారు. అలాగే ప్రతిపక్షాల పై సీబీఐ, ఇడి దాడులు జరిగినప్పుడు, నాయకులపై చర్యలకు ఉపక్రమించినప్పుడు, బిజెపి నాయకులు లైంగికదాడులు చేసినప్పుడు, సామజిక సమగ్రత లేకుండా ఒక వర్గంపై దాడులు చేసినప్పుడు తెలుగుదేశం, జనసేన, వైఎస్సార్సీపీ పరోక్ష మద్దతు తెలుపడం సిగ్గుచేటు. రాబోయే ఎన్నికల్లో విజ్ఞత కలిగిన ప్రజలు అవకాశవాద మతతత్వ పార్టీలకు బుద్ధి చెబుతారని ఆశిద్దాం.

**డా . యం. సురేష్ బాబు,**
**అధ్యక్షులు, ప్రజాసైన్స్ వేదిక.**

## బాలకోటి రెడ్డి హత్య కేసులో తుపాకీ సరఫరా చేసిన గౌరవ సింగ్ అరెస్ట్..పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి



పల్నాడు జిల్లా. నరసరావుపేట .మే 15 (ప్రజాపాలన ప్రతినిధి): రొంపిచెర్ల మండలం అలవాల గ్రామానికి చెందిన వెన్న బాల కోటి రెడ్డి హత్య కేసు లో తుపాకీ సరఫరా చేసిన గౌరవ్ సింగ్ ఏ ప్రదీప్ సింగ్ ఏ గౌరావ్ ఏ సింగ్ అను వ్యక్తి ని అరెస్ట్ చేసిన నర్సరావుపేట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ . పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో నిందితుడి అరెస్టు గురించి వివరాలు వెల్లడించిన పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి ఐపిఎస్ . ఆ కేసులో నలుగురు వ్యక్తులను ది 02.02.2023 వ తేదీన అరెస్టు చేసి జైలుకు పంపించారు. తుపాకీని సరఫరా చేసిన రాజస్తాన్ రాష్ట్రానికి చెందిన వ్యక్తి అయిన గౌరవ్ సింగ్ ని ఫిరంగిపురం రైల్వే స్టేషన్ వద్ద సోమవారం అదుపులోకి తీసుకోని అరెస్ట్ చేయడమైనది. ఈ సందర్భంగా ఎస్పీ రవిశంకర్ రెడ్డి మాట్లాడుతూ ముద్దాయి అయిన గౌరవ సింగ్ పైన రాజస్థాన్ లో కూడా కేసులు ఉన్నాయని, ఇతనికి నేరచరిత్ర ఉందని నరసరావు పేటలో డాన్సర్ గా చలామణి అవుతూ ఇక్కడ నుండి యువతులను ప్రభావితం చేసి రాజస్థాన్లోని జైపూర్ కి పంపేవాడని ఇటువంటి వ్యక్తుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని తెలుపుతూ, సదరు ముద్దాయిని అరెస్టు చేసినందుకుగాను దర్యాప్తు అధికారి అయిన నరసరావుపేట రూరల్ సీఐ పి. భక్తవత్సల రెడ్డి, మరియు సహకరించిన రొంపిచెర్ల ఎస్సై సిహెచ్. సురేష్, హెచ్ సి నారాయణ, శ్రీను, పీసీ సిరాజ్ బాష, హెచ్ జి లాలూ మరియు కృష్ణ రెడ్డిలను అభినందించారు.

## స్పందనలో 64 వినతుల స్వీకరణ



నరసాపురం, మే15 (ప్రజాపాలన ప్రతినిధి) : స్పందన కార్యక్రమంలో అందిన ప్రతి పిర్యాదును ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కరించాలని సబ్ కలెక్టరు ఎం. సూర్యతేజ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక సబ్ కలెక్టరు కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమానికి డివిజన్ పరిధిలోని వివిధ గ్రామాల ప్రజల నుండి నుండి అందిన 64 పిర్యాదులను సబ్ కలెక్టర్ ఎం. సూర్యతేజ స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన అర్జీలను గడువులోగా పరిష్కరించే విధంగా మండల స్థాయి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. స్పందనలో అందిన అర్జీలను రీఓపెన్ కాకుండా స్పష్టతతో పరిష్కరించాలని సబ్ కలెక్టరు ఆదేశించారు. స్పందన కార్యక్రమంలో భూ సమస్యలు , రేషన్ కార్డులు, పింఛన్లు, హౌసింగ్, భూమి తగాదాలు, మత్స్యశాఖ, వైద్య ఆరోగ్యశాఖ, మహిళా శిశు సంక్షేమం తదితర సమస్యల పై వినతులు అందాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల డివిజన్, మండల స్థాయి అధికారులు, సబ్ కలెక్టర్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పులిహోర మజ్జిగ పంపిణీ



కారంపూడి...మే15...ప్రజాపాలన... ప్రతినిధి: పట్టణము లో నీ నగరేశ్వర స్వామి మండపం వద్ద కరాలపాటి భిక్షాలు ఫ్యాన్సీ (చిన్న పూర్ణాలు ఫాన్సీ) వద్ద కరాలపాటి బిక్షాలు కరాలపాటి గణేష్ కరాలపాటి మణికంత జ్ఞాపకార్థం పులిహోర మజ్జిగ పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో కరాలపాటి బ్రదర్స్ వారి కుటుంబ సభ్యులు కలిసి నిర్వహించారు.

## వాసవి సేవాదళ్ మహిళా విభాగ్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ



పట్టణము లో నీ గాంధీ బొమ్మ సెంటర్లో ఏర్పాటు చేసిన వాసవి సేవాదళ్ చలివేంద్రం వద్ద వాసవి సేవాదళ్ మహిళా విభాగ్ అధ్యక్షురాలు గుండా. నాగమల్లేశ్వరి ప్రధాన కార్యదర్శి చిన్ని .లక్ష్మి ట్రెజరర్ మాడిశెట్టి .పుష్పలత కన్వీనర్ భవిరిశెట్టి. సీతామహాలక్ష్మి వీరి సహకారంతో 150 లీటర్ల మజ్జిగ పంపిణీ చేశారుఈ సేవా కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు భవిరిశెట్టి. రామారావు, ఇమ్మడిశెట్టి. వెంకటేశ్వర్లు, భవిరిశెట్టి. గురవయ్య, ఇమ్మడిశెట్టి .కోమలి, భవనారి. అనంత, సూరే. నాగజ్యోతి, కరాలపాటి. లీలావతి, చిన్ని. కుసుమ, చిన్ని. అనంతలక్ష్మి, నాలం .ఆదిలక్ష్మి, సురే.గీత, మద్దు. మల్లేశ్వరి, చింతా. అనుపమ, వెలుగురి. అరుణ తదితరులు పాల్గొన్నారు.

# స్పందన అర్జీల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం పనికిరాదు: జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాధిజిత సింగ్



మచిలీపట్నం కలెక్టరేట్ మే 15 ప్రజాపాలన : ప్రజల నుండి అందే స్పందన అర్జీల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి సకాలంలో పరిష్కరించాలని సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాధిజిత సింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం సంయుక్త కలెక్టర్ డిఆర్వో ఎం. వెంకటేశ్వర్లు, కె ఆర్ ఆర్ సి ఎస్ డి సి శివ నారాయణ రెడ్డిలతో కలిసి స్పందన కార్యక్రమం నిర్వహించి వివిధ ప్రాంతాల ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ప్రజల సమస్యలను ఎంతో ఓపిగ్గా ఆలకించి సంబంధిత అధికారులను పిలిపించి వారి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్పందన కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యతనిస్తోందన్నారు. ఈ విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి స్పందన అర్జీల పరిష్కారం పై తరచూ సమీక్షిస్తున్నారన్నారు. జిల్లా స్థాయి నుండి క్షేత్రస్థాయి వరకు అధికారులు వారికి సంబంధించిన స్పందన అర్జీలను సానుకూలంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలన్నారు. స్పందన అర్జీల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం పనికిరాదని స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా అందిన కొన్ని అర్జీల వివరాలు ఇలా ఉన్నాయి : భారత విద్యార్థి ఫెడరేషన్ కృష్ణాజిల్లా కమిటీ ప్రతినిధులు కృష్ణా విశ్వవిద్యాలయం పరిధిలో కొన్ని డిగ్రీ కళాశాలలు వేసవి సెలవులు అమలు చేయక పోవడంతో ఎండ తీవ్రత కు విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని వేసవి సెలవులు అమలు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. మచిలీపట్నం నగరపాలక సంస్థ 31 వ డివిజన్ శివగంగ కాపురస్తులు కోలా విజయలక్ష్మి తన రేకుల షెడ్డుఇంటికి కుళాయి లేకున్నా కుళాయి పన్ను డిమాండ్ వేశారని దానిని రద్దు చేయాలని మున్సిపల్ శాఖనుకోరినప్పటికీ రద్దు చేయలేదని ఆ కుళాయి పన్ను రద్దు చేయాలని కోరుతూ అర్జీ అందజేశారు. 104 ఎం ఎం యు ఉద్యోగ సంఘం కృష్ణా జిల్లా కమిటీ ప్రతినిధులు రాష్ట్ర ముఖ్యమంత్రి గారు ఇచ్చిన హామీమేరకు డ్రైవర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లకు నేరుగా కాంట్రాక్టు ఆఫర్స్ లో విలీనం చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. మండల కేంద్రమైన మొవ్వ విద్యానగర్ కాలనీకి చెందిన సాంబయ్య యద్దనపూడి గ్రామపంచాయతీ పరిధిలో వ్యవసాయ భూముల్లో ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా టిప్పర్లు ట్రాక్టర్లతో మట్టి తరలించడంతో సీజ్ చేసినప్పటికీ మరలా త్రవ్వకాలు క్రయ విక్రయాలు చేస్తూ స్థానికులను, రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని,దీనిపై విచారణ జర్పి తగిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఏ డ్వామా ఐసిడిఎస్ పిడిలు పిఎస్ఆర్ ప్రసాద్, జి వి సూర్యనారాయణ స్వర్ణ, డిపిఓ నాగేశ్వర్ నాయక్, మున్సిపల్ కమిషనర్ చంద్రయ్య, సర్వే భూ రికార్డుల ఏడి గోపాల్, జిల్లా రిజిస్ట్రార్ ఉపేంద్ర రావు, జిల్లాఎస్సీ సంక్షేమ సాధికారత అధికారి సరస్వతి, బీసీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాస్, సిపిఓ పై శ్రీలత, ముడావిసి రాజ్యలక్ష్మితదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక తవ్వకాలకు అడ్డా.. బాపట్ల గడ్డ





బాపట్ల జిల్లా ప్రజా పాలన మే 15: గతంలో బాపట్ల గురించి చెప్పుకోదగినవి ఏవైనా ఉన్నాయంటే విద్యా రంగం సూర్య లంక బీచ్ తప్పితే మరేమి కనపడేవి కాదు కానీ ఇప్పుడు గర్వంగా చెప్పుకోవడానికి బాపట్ల జిల్లా,మెడికల్ కాలేజ్,నర్సింగ్ కాలేజి,నాలుగు లైన్ల బైపాస్,100 అడుగుల కర్లపాలెం టు చీరాల జిబిసి రోడ్డు ఉన్నాయి, అయితే కొంతకాలం క్రితం బాపట్ల జిల్లా అభివృద్ధికి దోహదపడే బైపాస్ పనులు కొంత కాలం ఆగిపోయాయి అలాగే మెడికల్ కాలేజీ పనులు ప్రారంభం కాలేదు దీనికి కారణం ఇసుక లోటు, దీన్ని అధిగమించడానికి త్వరగా బైపాస్ పనులు పూర్తి చేయడానికి బాపట్ల శాసనసభ్యులు కోన.రఘుపతి చొరవ తీసుకొని ఊరి చివర ఎవరికి ఎటువంటి ఇబ్బంది కలగని ప్రాంతంలో వ్యవసాయం చేయని భూముల్లో ఇసుక తవ్వకాలకు మైనింగ్ శాఖ నుండి అనుమతులు ఇప్పించటం వలన బైపాస్ పనులు వేగవంతంగా జరుగుచు త్వరలో పూర్తి అయ్యే దశకు వచ్చాయి, అలాగే మెడికల్ కాలేజీకి కూడా ఇసుక అవసరం ఉండటంతో అందుకు కూడ మైనింగ్ శాఖ నుండి అనుమతులు తీసుకొని కేవలం మెడికల్ కాలేజీకి మాత్రమే ఇసుక సరఫరా చేసుకునే విధంగా అధికారులు అనుమతులు మంజూరు చేయడం జరిగింది కానీ స్వలాభం,దనాశతో కూడిన కొంతమంది ఇసుకను అక్రమ రవాణా చేస్తున్నారు, మెడికల్ కాలేజీకి వెళ్లవలసిన ఇసుకను ప్రైవేట్ వెంచర్లకు బడ బాబుల అపార్ట్మెంట్ల నిర్మాణాలకు అక్రమంగా తరలిస్తున్నారు, పేదవారు జగనన్న కాలనీలో గృహ నిర్మాణాలు జరుపుకునేవారు ఇసుక కావాలని అడిగితే 10,000 కు తక్కువకు పోయమని తమ ఇసుక బంగారం అని ఇసుక కావాలి అంటే 10000 ఇవ్వాల్సిందే నని వసూలు చేస్తున్నారు, ప్రైవేట్ వెంచర్లకు ఏడు వేల నుండి 9వేల లోపు తక్కువ కి తోలుతూ అధిక ఆదాయాన్ని పొందుతున్నారు,బాపట్ల పట్టణంలో కాని రూరల్ లో కాని రియల్ ఎస్టేట్ వెంచర్లకు మెరక నిమిత్తం ఇసుక తోలాలంటే వీరు మాత్రమే తోలాలి, మైనింగ్ అనుమతులు అయిపోయినా కూడా ఎటువంటి అనుమతులు పొందకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ రాత్రి వేళలో అక్రమంగా ఇసుక తరలించటం జరిగింది,కొన్ని వేల టిప్పర్ల ఇసుక లోడ్లు అక్రమంగా తరలించారు అంటే దీనిలో వారి ఆదాయం ఎంత ఉంటుందో ఊహించవచ్చు, ఇసుక అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తిని ప్రశ్నిస్తే తనకు ఎటువంటి సంబంధం లేదని బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి క్వారీ అని శాసనసభ్యుని పిఎ అంతా చూసుకుంటారని తాను కేవలం మధ్యవర్తిని మాత్రమే అని అంటున్నారు, మైనింగ్ అనుమతులు ఆగిపోయి మరల ఇచ్చారు అంటూ ఇసుక తవ్వకాలు ప్రారంభించి పగటి పూట మెడికల్ కాలేజీకి ఇసుక తరలిస్తూ రాత్రి వేళల్లో బైపాస్ పక్కన వెంచెర్లకు తరలిస్తున్నారు,ఇది ఇలాగే కొనసాగితే బాపట్ల మొత్తం గుంటలు చెరువులు రియల్ ఎస్టేట్ వెంచర్లు మాత్రమే మిగులుతాయి పంట పొలాలు కనపడవు,దీనిని అరికట్టకపోతే మెడికల్ కాలేజీకి నిర్మాణ పనులకు ఇసుక కొరత ఏర్పడి కాలేజీ పనులు ఆగిపోయే పరిస్థితి లేకపోలేదు,ఇసుక తవ్వకాలు చేసిన చోట్ల పెద్ద పెద్ద చెరువులు ఏర్పడినవి ఒక్కొక్క చెరువు లోతు కనీసం 20 అడుగులు ఉంటుంది ఆ చెరువుల్లో చేపలు పెంచుతున్న నిర్వహకులు చెరువు చుట్టూ ఎటువంటి భద్రతా చర్యలు ఏర్పాటు చేయకపోవడం పట్ల నిర్లక్ష్య వైఖరి స్పష్టంగా కనబడుతుంది అంత లోతున ఉన్న చెరువుల్లో జంతువులు కానీ చెరువులకు సమీపంలో నివాసం ఉంటున్న గ్రామ ప్రజలు కానీ చిన్న పిల్లలు కానీ వాటిలో పడితే ప్రాణాలు దక్కించుకునే అవకాశమే లేదు అధికారులు లంచాలకు అలవాటు పడి వీరిపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా వీరి వద్ద నుండి మాముళ్ళు తీసుకుంటూ చోద్యం చూస్తున్నారు,అధికారులు తమ బాధ్యతను గుర్తెరిగి సంబంధిత ఇసుక క్వారీలపై ప్రతిష్టమైన దర్యాప్తు నిర్వహించి నిబంధనలకు విరుద్ధంగా ఇసుక క్వారీ నిర్వహిసున్న వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రజల కోరుతున్నారు.

## వైసిపికి గుండెల్లో దడ పుట్టిస్తూ యువతకు లోకేష్ పాదయాత్ర స్ఫూర్తినిస్తుంది...



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి: యువగళం పాదయాత్ర చేపట్టి వంద రోజులు పూర్తి అయినా సందర్భంగా జగ్గంపేట రావులమ్మ తల్లి ఆలయం వద్ద నుండి తాళ్లూరు జీయ్యన్న ఆలయం వద్ద వరకు 6 కిలోమీటర్లు పాదయాత్రను పార్టీ నాయకులతో కలిసి జ్యోతుల నెహ్రూ లోకేష్ పాదయాత్రకు సంఘీభావ పాదయాత్ర చేపట్టారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రజా సమస్యలపై గళమెత్తుతూ రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేస్తున్న తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ బాబు యాత్ర రాష్ట్రంలో అధికార వైయస్సార్ పార్టీకి గుండెల్లో దడ పుట్టిస్తూ యువతకు స్ఫూర్తినిస్తుంది అన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత యువతను నిర్వీర్యం చేసింది.. పారిశ్రామిక ప్రగతిని అడ్డుకోవడంతో రాష్ట్రంలో యువత ఉపాధి అవకాశాలు కోల్పోయారు.. గంజాయి మాదకద్రవ్యాల అక్రమ రవాణాకు ఏపీ కేరాఫ్ అడ్రస్ గా మారుతుంది.. రాష్ట్రంలో యువతను అంధకారంలోకి నెడుతున్నారు ..ఫీజు రియంబర్స్మెంట్ పూర్తిస్థాయిలో అందడం లేదు ...విదేశీ విద్యకు రుణ సదుపాయాన్ని నిలిపివేశారు.. నిరుద్యోగ భృతిని అటకెక్కించారు.. ఈ ప్రభుత్వంలో యువతకు జరుగుతున్న అన్యాయాన్ని ఎదిరించి యువ ప్రతినిధిగా లోకేష్ ఎలుగెత్తి చాటుతున్నారు... త్వరలోనే ఈ ప్రభుత్వానికి ప్రజలందరూ బుద్ధి చెప్తారు అన్నారు... ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులు పాలు చేసిందని . అస్తవ్యస్త విధానాలతో పాలన భ్రష్టు పట్టించారన్నారు.. ప్రజలపై బాదుడే బాదుడు తో ఆర్థికంగా కోల్పోలేని పరిస్థితి తీసుకొచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ పరిశీలకులు శీలం వెంకటేశ్వరరావు, రాష్ట్ర టిడిపి కార్యదర్శులు, నాలుగు మండలాల టిడిపి అధ్యక్షులు, రాష్ట్ర, జిల్లా నియోజకవర్గ, నాయకులు, నియోజవర్గం నాలుమూలల నుండి టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## 100వ రోజు యువగళం పాదయాత్ర లో 1250, కిలోమీటర్ల మైలురాయి వద్ద లోకేష్‌తో జ్యోతుల నవీన్

జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి: కాకినాడ జిల్లా కాకినాడ, మే15:



కాకినాడ పార్లమెంటు అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేస్తున్న యువగళం పాదయాత్ర లో నవీన్ నంద్యాల జిల్లా, శ్రీశైలం అసెంబ్లీ నియోజకవర్గంలో లోకేష్ వెంట నేను సైతం అంటూ పాదయాత్ర లో కొనసాగుతున్నారు. నవీన్ వెంట జిల్లా కు చెందిన యువకులు నాయకులు కూడా ఉన్నారు. ఈ సందర్భముగా నవీన్ మాట్లాడుతూ లోకేష్ గారు పాదయాత్ర 100 రోజులు పూర్తి చేసుకుని 1250, కిలోమీటర్లు దిగ్విజయంగా ప్రజా సమస్యలు తెలుసుకుంటూ వచ్చే ఎన్నికల్లో టిడిపి విజయం దిశగా రెట్టించిన ఉత్సాహం తో యువత, రైతులు, మహిళలు, బిసి, ఎస్సీ, మైనార్టీ, కార్మికులు, కర్షకులు, ప్రభుత్వ వ్యతిరేక విధానం వల్ల, భంగపడ్డ ప్రజల, ప్రజా సమస్యలు తెలుసుకుంటూ పాదయాత్ర ముందుకు సాగడం భవిష్యత్తు లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అని రాష్ట్ర అభివృద్ధి కి ఈ పాదయాత్ర తోడ్పడుతుంది అని ధీమా వ్యక్తం చేశారు .

## రోటరాక్ట్ క్లబ్ ఆఫ్ నరసరావుపేట ఫీనిక్స్ వారి ఆధ్వర్యంలో 10వ రోజు చేరుకున్న కరాటే శిక్షణ



పల్నాడు జిల్లా. నరసరావుపేట. మే 15 ( ప్రజాపాలన ప్రతినిధి): ది 5 మే 2023 నుంచి 31 మే 2023 వరకు రోటరాక్ట్ క్లబ్ ఆఫ్ నరసరావుపేట ఫీనిక్స్ వారి ఆధ్వర్యంలో శ్రీ రామ కృష్ణ ఓరియంటల్ హై స్కూల్ నందు రోటరాక్ట్ సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తున్నట్టు ఇటీవలే ఒక ప్రకటనలో తెలియజేశారు. కాగా విద్యార్థులు ఎంతో ఆసక్తిగా ఈ ఉచిత కరాటే శిక్షణ లో పాల్గొంటున్నారు. నరసరావుపేట లోని వారే కాకుండా పరిసర ప్రాంతాల నుంచి కూడా వచ్చి శిక్షణ పొందుతున్నారు అని అధ్యక్షులు అశోక్ కుమార్ తెలిపారు. కరాటే జూడో కోచ్ శిరీష మాట్లాడుతూ, మే 28 జరగనున్న కరాటే బెల్ట్ టెస్ట్ కి కూడా ఈ విద్యార్థులు తయారు అవుతున్నారు అని తెలియచేశారు.

## స్పందన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సంపత్ కుమార్ ఆర్డీవో రవీందర్రావు



నందిగామ మే 15 ప్రజాపాలన ప్రతినిధి రాష్ట్ర ప్రభు త్వం ప్రతి సోమవారం ప్రజా సమస్యలపై చేపట్టే స్పం దన కార్యక్రమంలో భాగంగా మే 15 సోమవారం ఆర్డీ వో కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్పందన కార్యక్ర మంలోజాయింట్ కలెక్టర్ పి.సంపత్ కుమార్ ఎన్టీఆర్ జిల్లా మరియు నందిగామ రెవెన్యూ డివిజనల్ అధి కారి ఏ. రవీంద్ర రావు స్వయంగా అర్జీదారుల నుండి అర్జీలు స్వీకరించారుఅర్జీదారుల యొక్క సమస్యల పరిష్కారం గురించి ఆయా అధికారులతో ఫోన్ లో మాట్లాడి సమస్యల పరిష్కరించవలసినదిగా ఆదేశిం చారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధికారులు తదిత రులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలి: జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు పిలుపు



మచిలీపట్నం కలెక్టరేట్ మే 15 ప్రజాపాలన : సోమవారం ఉదయం నగరంలోని కలెక్టరేట్ స్పందన మీటింగ్ హాల్లో జిల్లా కలెక్టర్ డిఆర్ద ఎం వెంకటేశ్వర్లు, ఆర్డీవో ఐ కిషోర్, కే ఆర్ ఆర్ సి ఎస్డీసి శివ నారాయణరెడ్డి తో కలిసి పర్యావరణ రక్షణ కొరకు జిల్లా అధికారులందరి చేత ప్రతిజ్ఞ చేయించారు.పర్యావరణ పరిరక్షణ కోసం మన దినచర్యలలో సాధ్యమైనన్ని మార్పులు చేసుకోవాలని, అనునిత్యం మన కుటుంబమును స్నేహితులను ఇతరులను పర్యావరణ సహిత అలవాట్లు అలవర్చుకునే దిశగా ప్రేరేపించేందుకు కట్టుబడి ఉండాలని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఏ డ్వామా ఐసిడిఎస్ పిడిలు పిఎస్ఆర్ ప్రసాద్, జి వి సూర్యనారాయణ స్వర్ణ, డిపిఓ నాగేశ్వర్ నాయక్, మున్సిపల్ కమిషనర్చంద్రయ్య, సర్వే భూ రికార్డుల ఏడి గోపాల్, జిల్లా రిజిస్ట్రార్ ఉ పేంద్ర రావు, జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారి సరస్వతి, బీసీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాస్, సిపిఓ వైశ్రీలత, ముడావిసి రాజ్యలక్ష్మి తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.


## వేసవి కాలం దృష్ట్యా స్పందనా అర్జీ దారులకు కలెక్టరేట్ లో మజ్జిగ పంపిణీ...



మచిలీపట్నం మే 15 ప్రజాపాలన :కృష్ణా జిల్లా కలెక్టరేట్ లో జరుగు స్పందన కార్యక్రమంనకు వచ్చే అర్జీదారులకు ఉచిత మజ్జిగపంపిణీ కార్యక్రమమును గత సంవత్సరం కాలం నుండి డి ఆర్ ఓ సి.సి. తూము. వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలోనిర్వహించడం అభినందనీయమని ఇప్పటి వరకు ఈ కార్యక్రమములో భాగస్వాములైన వారిని కలెక్టర్పి.రాజా బాబు అభినందించారు. సోమవారం ఉదయం కృష్ణా కలెక్టరేట్ లో ఏర్పాటుచేసిన మజ్జిగ శిబిరాన్నిజిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా వారు కలెక్టరేట్లోని ప్రతి ఒక్క ఉద్యోగి సేవా కార్యక్రమములోపాల్గొనాలని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ యం. వెంకటేశ్వర్లు, కలెక్టరేట్ ఏ.ఓ. ప్రసాద్, హారనాథ్, ఉద్యోగ సంఘ నాయకులు శ్యామ్ నాథ్ మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.

# డెల్టా రైతుల నుదుటి రాతలు మార్చిన మాన్యుడు సర్ అర్థర్ కాటన్

### రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు



విజయవాడ: జల సంరక్షణతో కృష్ణా జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కృషి చేసిన సర్ ఆర్థర్ కాటన్ జిల్లావాసుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటారని రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. అపర భగీరథుడి 220 వ జయంతి సందర్భంగా గవర్నర్ పేటలోని నీటి పారుదల కార్యాలయం వద్ద ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మల్లాది విష్ణు మాట్లాడుతూ బీడు వారిన లక్షలాది ఎకరాలను సస్యశ్యామలం చేయడంలో సర్ ఆర్థర్ కాటన్ కృషి మరవలేనిదన్నారు. దేశచరిత్రలో తొలిసారిగా కృష్ణా, గోదావరి డెల్టాల వ్యవస్థను కాలువ ఆయకట్లు, అలాగే డ్రైనేజీ సదుపాయం, లాకుల వ్యవస్థ నిర్మించి కాలువలలో ప్రవహించే నీరు వృథాకాకుండా రైతులకు ఎక్కువ నీరు ఉపయోగపడేలా డెల్టాను రూపొందించిన ఘనులు అని కొనియాడారు. ఆయన ఆలోచనలతో సముద్రంలోకి వృథాగా పోతున్న నీటిని ఒడిసిపట్టి రైతులకు సాగునీరు అందించడంతో పాటు జల రవాణా కోసం ధవళేశ్వరం ఆనకట్ట నిర్మాణానికి శ్రీకారం చుట్టారన్నారు. నాలుగు పాయలపై 1847 నుంచి ఐదేళ్లపాటు శ్రమించి 1852 నాటికి సుమారు నాలుగు కిలోమీటర్ల పొడవు గల ఆనకట్ట నిర్మాణం పూర్తిచేశారని చెప్పారు. అలాగే కృష్ణా డెల్టా నేడు పాడి పంటలతో దేశంలో అగ్రస్థానంలో నిలిచిందంటే.. అది కాటన్ చలువేనని కీర్తించారు. ఆంధ్రప్రాంతాన్ని అన్నపూర్ణగా, రైస్ బౌల్ ఆఫ్ ఇండియాగా మార్చడంలో కాటన్ కృషి మరువలేనిదని మల్లాది విష్ణు పేర్కొన్నారు.రైతన్నల అభ్యున్నతి కోసం వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం మరిన్ని కార్యక్రమాలు చేపట్టబోతున్నట్లు మల్లాది విష్ణు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఈ (ఇరిగేషన్) తిరుమల రావు, నాయకులు కొలనుకొండ శివాజీ, వద్దే శోభనాదీశ్వరరావు, ధనేకుల మురళి, సీపీఎం సీహెచ్ బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రూపు తగాదాలతో బలైపోతున్న వాలంటీర్లు



పల్నాడు జిల్లా. నరసరావుపేట .మే 15 (ప్రజాపాలన ప్రతినిధి.): విధులు నుండి తొలగించారు మాకు న్యాయం చేయండి అంటూ 16 మంది వాలంటీర్లు నరసరావుపేట ఆర్డీవోకి సోమవారం వినతిపత్రం సమర్పించారు. చిలకలూరిపేట నియోజకవర్గ నాదెండ్ల మండలం చందవరం గ్రామంలో అధికార పార్టీలో వర్గ విభేదాలు తారా స్థాయికి చేరి వాలంటీలను బలి పశువులుగా చేస్తున్నారు. గత నాలుగు సంవత్సరాలుగా జగన్ ప్రభుత్వం లో వాలంటీర్లుగా పనిచేస్తూ గ్రామంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తూ మనల్ని పొందుతున్న 16 మంది వాలంటీర్లను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉన్న విభేదాలు వల్ల ఉద్యోగాలు కోల్పోయారు. వర్గ విభేదాలు వలన చిరు ఉద్యోగులు బలైపోతున్నారు. మంత్రి నియోజక వర్గంలో ఇలా జరుగుతుంటే కనీసం అధిష్టానం ఎందుకు పట్టించుకోలేకపోతుందో అర్థం కావట్లేదు. గ్రామంలో అధికార పార్టీలో రెండు వర్గాలు ఏర్పడి చిరు ఉద్యోగాలపై వేటు వేయటం ఏమిటి అని గ్రామ ప్రజలు చర్చించుకుంటున్నారు. గత నాలుగు సంవత్సరాలుగా జగన్ ప్రభుత్వంలో కష్టపడి పనిచేస్తూ ప్రతి సంక్షేమ పథకం ప్రజలకు అందిస్తూ ఉన్న వాలంటీర్లపై ఒక వర్గం వారు కక్ష సాధింపు చేస్తుంటే జిల్లాస్థాయి అధికారులు మౌనవహించడం ఆశ్చర్యకరం. తమ కు న్యాయం చేయాలంటే నరసరావుపేట ఆర్డిఓకి వినతిపత్రం ఇచ్చి నాకు న్యాయం చేయండిఅని వేడుకుంటున్నారు .రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా చిలకలూరిపేట నియోజకవర్గంలో నాదెండ్ల మండలంలో చందవరం గ్రామంలో 16 మంది వాలంటీర్లను తీసివేయటం ఆశ్చర్యానికి గురవుతుంది .ఈ విషయము లో అధిష్టానం ఏ చర్యలు తీసుకుంటుంది వైయస్సార్ ప్రభుత్వం వాలంటీర్లకు న్యాయం చేస్తుందా లేదా అనేది ప్రశ్న ఇప్పటికైనా ఇన్చార్జి మంత్రి కలుగజేసుకుని వాలంటీర్లకు న్యాయం చేస్తారా లేదా?. వాలంటీర్లు పనిచేయకపోతే వారికి షోకేస్ నోటిస్ ఇచ్చి వారి నుంచి సమాధానం రాకపోతే వాటిని సస్పెండ్ చేయాలి కానీ ఇక్కడ ఆ లాంటి నోటీసు ఇవ్వకుండా సస్పెండ్ చేయడం దారుణం ఈ విషయమై పల్నాడు జిల్లా కలెక్టర్ వాలంటీర్లకు న్యాయం చేస్తారో లేదో చూడాలి.

## ప్రతి ఫిర్యాదును పరిశీలించి తక్షణమే పరిష్కరించాలి: పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి



పల్నాడు జిల్లా .నరసరావుపేట. మే 15 (ప్రజాపాలన ప్రతినిధి)ప్రతి ఫిర్యాదు ను పరిశీలించి తక్షణమే పరిష్కరించాలని అధికారులకు ఆదేశించిన పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి సోమవారం పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన లిజగన్నన్నకు చెబుదాంలి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన లిపల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి ఐపీఎస్ . ఈ స్పందన కార్యక్రమంలో ప్రజల నుండి కుటుంబ,ఆర్థిక,ఆస్తి తగాదాలు మొదలగు ఆయా సమస్యలకు సంబంధించిన 77 ఫిర్యాదులు అందాయి.రైల్వే జాబ్ ఇప్పిస్తానని ఆశ చూపి, పలుదఫాలుగా 10 లక్షల రూపాయలు కట్టించుకుని, చివరికి తప్పుడు జాబ్ అపాయింట్మెంట్ లెటర్ పంపించి మోసం చేశారని, మాకు జాబ్ వద్దు మా డబ్బులు మాకు తిరిగి ఇవ్వమని కోరగా స్పందించడం లేదని, కావున ఈ విషయంలో పోలీసు వారు జోక్యం చేసుకొని మాకు న్యాయం చేయాలని,మా డబ్బులు మాకు ఇప్పించాలని స్పందన కార్యక్రమంలో ఎస్పీ కి ఫిర్యాదు చేసిన అమరావతికి చెందిన ఒక మహిళ. పొలం కౌలుకు తీసుకొని సాగు చేసుకుంటున్న నన్ను బెదిరించి నేను వేసిన పంటను దున్నేసి నీకు ఇష్టం వచ్చిన చోట చెప్పుకో అని కులం పేరుతో దూషించిన పొలం యజమాని మరియు అతని పెదనాన్నపై కఠిన చర్యలు తీసుకోవాలని నరసరావుపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కాకాని గ్రామం నుంచి ఒక వ్యక్తి ఫిర్యాదు. ప్రతి ఫిర్యాదుదారుని సమస్య పట్ల శ్రద్ధ వహించి,నిర్ణీత గడువులోగా సదరు ఫిర్యాదులను పరిష్కరించడానికి కృషి చేయాలని సూచించారు. స్పందన కార్యక్రమానికి వచ్చిన ప్రజలకు వారి ఫిర్యాదులను రాసిపెట్టడంలో పోలీస్ సిబ్బంది సహాయసహకారాలు అందించారు. స్పందన కార్యక్రమంలో తమ సమస్యలు విన్నవించుకోవడానికి విచ్చేసిన ప్రజలకు నరసరావుపేట పట్టణానికి చెందిన వాసవి స్టీల్స్ యజమాని చిలకల రామకృష్ణ , గోల్డ్ మర్చంట్ రాష్ట్ర అధ్యక్షులు కపిల వాయి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఉచిత అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయగా ఎస్పీ రవిశంకర్ రెడ్డి, మరియు ఇతర అధికారులు స్వయంగా భోజనాలు వడ్డించారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీలు రవిచంద్ర , పల్లపురాజు ,ఆదినారాయణ ,సీఐలు,ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## వై ఎన్ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు



నరసాపురం, మే 15 (ప్రజాపాలన ప్రతినిధి) :స్థానిక వై ఎన్ కళాశాల హెచ్.ఆర్.డి సెంటర్ ఆధ్వర్యంలో సోమవారం ప్రముఖ ఫార్మాస్యూటికల్ సంస్థ దివిస్ లాబ్ వారిచే బిఎస్సీ, ఎమ్మెస్సీ విద్యార్థులకు ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దివీస్ లాబ్ హెచ్ ఆర్ మేనేజర్ రాజేష్ హాజరై విద్యార్థులకు ముఖాముఖి నిర్వహించారు. ఈ ఇంటర్వ్యూలకు వై.ఎన్ కళాశాల విద్యార్థులతో పాటు జిల్లాలోని వివిధ కళాశాలల నుండి మొత్తం 52 మంది హాజరు కాగా వారిలో 28 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.పి.వి అప్పారావు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఫార్మా రంగంలో ఎన్నో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని వాటిని సద్వినియోగ పరచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఆర్ డి సెంటర్ డైరెక్టర్ డాక్టర్. చినమిల్లి శ్రీనివాస్, పి.జి. కెమిస్ట్రీ హెడ్ డాక్టర్ సి.హెచ్ వెంకటేశ్వరరావు, సి. హెచ్. రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ చినమిల్లి సత్యనారాయణ రావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సి. హెచ్ కనకారావు, డీన్ డాక్టర్ గంధం శ్రీరామకృష్ణ, పి.జి డైరెక్టర్ డాక్టర్ ఎన్.చింతారావు, డాక్టర్ రంగినీడి పార్థసారథి తదితరులు ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

## లోకేష్‌కు సంఘీభావంగా తెదేపా పాదయాత్ర



నరసాపురం, మే 15 (ప్రజాపాలన ప్రతినిధి) :ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తూ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని నారా లోకేష్ కు సంఘీభావాన్ని తెలియజేస్తూ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నరసాపురం నియోజకవర్గ పొత్తూరి రామరాజు అధ్యక్షతన సోమవారం నరసాపురం మండలం వైయస్ పాలెం పంచాయతీ పరిధిలోని పితానిమెరక గ్రామం నుండి నరసాపురం పట్టణం వరకు సుమారు ఎనిమిది కిలోమీటర్ల పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్రలో శాసనమండలి మాజీ చైర్మన్, తెదేపా పోలీట్ బ్యూరో సభ్యులు ఎంఏ షరీఫ్, నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ పొత్తూరి రామరాజు, పశ్చిమగోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి, నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు గుత్తుల సాయి తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొనగా నియోజకవర్గానికి చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని నారా లోకేష్ కు తమ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా నరసాపురం, మొగల్తూరు మండలాల అధ్యక్షులు వాతాడి ఉమా మహేశ్వరరావు, గుబ్బల నాగరాజు, పార్టీ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు జక్కం శ్రీమన్నారాయణ, కొల్లు పెద్దిరాజు, పార్టీ సీనియర్ నాయకులు కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, జోగిపండు, సంధి నరసింహారావు, బర్రె మురళి, తుమ్మలపల్లి లక్ష్మీనారాయణ, షేక్ హుస్సేన్, ఎండి మౌలాలి, కోరాడ పాపారావు, తాడివాడ రమేష్ బాబు, మల్లాడి మూర్తి, మహిళా నేతలు తిరుమాని శశిదేవి, గుడాల సునీత, కొలచన శ్రీ పద్మ పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

## రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న విద్యా దీవెన, వసతి దీవెన విడుదల చేయాలి

### టిఎన్ఎస్ఎఫ్ పల్నాడు జిల్లా అధ్యక్షులు కూరపాటి హనుమంతరావు



పల్నాడు జిల్లా. నరసరావుపేట. మే 15 (ప్రజాపాలన ప్రతినిధి.): రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న విద్య దీవెన వసతి దీవెన విడుదల చేయాలని పల్నాడు జిల్లా కలెక్టర్ కి పల్నాడు జిల్లా టి ఎన్ ఎస్ ఎఫ్ నాయకులు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా టిఎంఎస్ఎఫ్ పల్నాడు జిల్లా అధ్యక్షులు కూరపాటి హనుమంతరావు మాటలాడుతూ రాష్ట్రంలో ప్రవేట్ కళాశాలలో చదువుతున్న విద్యార్థుల చదువు ముగిసి నెలలు గడుస్తున్నా ఫీజులు కట్టలేదని సర్టిఫికెట్ ఇవ్వకుండా యాజమాన్యాలు విద్యార్థులను భయాందోళన గురిచేస్తున్నారని, ప్రతి సంవత్సరం విద్యా దీవెన వసతి దీవెన సక్రమంగా అమలు చేస్తానని చెప్పి ఇంతవరకు పోయిన సంవత్సరం నాలుగో విడత విద్యార్థులు ఎకౌంట్లో వేయలేదని పేర్కొన్నారు. తక్షణమే పెండింగ్లో ఉన్న విద్యా దీవెన వసతి దీవెన విడుదల చేయాలని డిమాండ్ చేశారు, లేనిపక్షంలో టిఎన్ఎస్ఎఫ్ ప్రభుత్వంపై ప్రత్యక్ష పోరాటం చేయడానికి సిద్ధంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యనిర్వా కార్యదర్శి జాకీర్, నరసరావుపేట నియోజకవర్గం అధ్యక్షులు యేనుగంటి భార్గవ్ సాయి , జిల్లా కార్యనిర్వా కార్యదర్శి అల్లూరి సుధాకర్ బాబు,టిఎన్ఎస్ఎఫ్ నాయకులు వెంకటేష్ యాదవ్, షేక్ అబ్దుల్ భాష పాల్గొన్నారు.

## ఉత్సాహంగా వేసవి విజ్ఞాన శిక్షణ తరగతులు

నరసాపురం, మే 15 (ప్రజాపాలన ప్రతినిధి) :పట్టణంలోని ప్రథమశ్రేణి



శాఖ గ్రంధాలయంలో గ్రేడ్ వన్ లైబ్రేరియన్ కేజేఎస్ఎల్ కుమారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిక్షణ తరగతులలో భాగంగా సోమవారం వివిధ కార్యక్రమాలపై విద్యార్థులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా పుస్తక పఠనం, పుస్తక సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అల్లూరి సాంస్కృతిక కేంద్రం నిర్వాహకులు బాబుశ్రీ పుస్తకం యొక్క విలువలను బాల బాలికలకు వివరిస్తూ అక్షరాన్ని ప్రేమించే పుస్తకమే నామిత్రుడు, మస్తకాన్ని వెలిగించే ఆకాశాన మార్తాండుడు, పుస్తకమే నాప్రాణం, పుస్తకమే నాధ్యానం, పుస్తకమే నాలోకం పుస్తకమే నా నాకం అని పుస్తకం గురించి పద్యాలు, కవితల రూపంలో పిల్లలకు వివరించారు. సెల్ ఫోన్, యూట్యూబ్, ఫేస్ బుక్, వ్యక్తిత్వవికాసం , సంబంధ బాంధవ్యాలు తదితర విషయాలపై బాలబాలికలకు వివరించారు. లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ హెల్త్ అండ్ హైజిన్, స్కిల్స్ ఆఫ్ లెర్నింగ్, డ్రాయింగ్ మాస్టర్ తోట శ్రీనివాస్ చిత్రలేఖనంలో శిక్షణ, మోటివేషనల్ క్లాస్సెస్ స్పోకెన్ ఇంగ్లీష్ ప్రవీణ్, నాగశ్రీ పద్యాలు రైమ్స్ పొడుపు కథలు యోగ క్లాసులలో బాల బాలికలకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త ఆర్ వి సుబ్బా రావు, సూర్యం బాబు, సుదీర్ మోహన్, జీవన్ కుమార్, వి ఎస్ నాగలక్ష్మి, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాల బాలికలకు నోటు పుస్తకాలు, అల్పాహారం పంపిణీ చేశారు.

## విద్య, వైద్యానికి పెద్దపీట వేసిన ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి: ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



వీరులపాడు మే 15 ప్రజాపాలన ప్రతినిధి:మండల పరిధిలోని నరసింహారావు పాలెం గ్రామంలో గడపగ డపకు -మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సో మవారం శాసనసభ్యులు మొండితోక జగన్ మోహ న్ రావు ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ - ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారుఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ పాఠశాలలు కొత్త రూ పు సంతరించుకొని కార్పొరేట్ పాఠశాల కంటే మిన్న గా దర్శనమిస్తున్నాయని తెలిపారు. ప్రతి సామాన్యు డి, పేదవాడి బిడ్డ ఇంగ్లీష్ మీడియం చదువులు చద వాలనే ఉద్దేశ్యంతోనే వైయస్ జగన్ విద్యారంగంపై వే ల కోట్ల ఖర్చుపెట్టి నాడు నేడు కార్యక్రమంలో భా గం గా పాఠశాల రూపురేఖలు మార్చడంతో పాటు విద్యా ర్థులకు అవసరమైన ప్రతిదీ సమకూర్చేందుకు శ్రమి స్తున్నారని, కార్పొరేట్ పాఠశాలల మాదిరి ట్యాబులు కూడా ఇచ్చారన్నారు. వైద్య రంగంలో కూడా సమూ ల మార్పులకు శ్రీకారం కొత్త సంస్కరణలు చేపట్టి ప్ర భుత్వ వైద్యాన్ని ప్రజలకు మరింత చెరువచేసేలా వై యస్ జగన్ నిర్ణయాలు తీసుకున్నారని తెలిపారు. చంద్రబాబు ప్రభుత్వ విద్య, వైద్యాన్ని నిర్లక్ష్యం చేశా రని చెప్పారుప్రజలకు మేలు కలిగేలా పరిపాలన చే స్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్ర భుత్వాన్ని ప్రజలంతా ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొమ్మిశెట్టి దుర్గాదేవి, బొమ్మిశెట్టి భాస్కరరావు, పచ్చాల కోటేశ్వరరావు, ఎం పీపీ కోటేరు లక్ష్మీ ముత్తారెడ్డి, జడ్పిటిసి అమర్లపూడి కీర్తి సౌజన్య, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షహనాజ్ బేగం, మండల కన్వీనర్ ఆవుల రమేష్ బాబు, ఎంపిటిసి శీ లం రమణారెడ్డి, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## రబీలో వరి గరిష్ట దిగుబడి



నందిగామ మే 15 ప్రజాపాలన ప్రతినిధి మండలప రిధిలో కేతవీరునిపాడు గ్రామంలో ముక్కపాటి అ జయ్ కుమార్ వరి పొలంలో గ్రామ వ్యవసాయ స హాయకులు షేక్ మస్తాన్ ఆధ్వర్యంలో పంట కోత ప్ర యోగం నిర్వహించారు. వరి పంట కోత ప్రయోగం 5 చదరపు మీటర్ల విస్తీర్ణంలో 2022-23 సంవత్సరానికి రబీ సీజన్లో అత్యధిక దిగుబడి 25.08 కిలోలు దిగు బడిగా నమోదైనదని తెలిపారు దీని ఆధారంగా ఎ కరాకు షుమారుగా 40 క్వింటాళ్ల దిగుబడి అంచనా వచ్చిందన్నారు.ఈ రబీ సీజన్ మొత్తానికి మండలం లో కేతవీరునిపాడు (ఆర్ బి కే) గ్రామనందు గరిష్ట ది గుబడి నమోదైనట్లు తెలియజేశారు.ఈ ప్రయోగంలో ఇఫ్కో టోక్యో మండల కోఆర్డినేటర్ కే.బాబు రాజేంద్ర ప్రసాద్ మరియు గ్రామ వాలంటీర్ బి.రామారావు హా జరైనారు.

## కొమరగిరి లేఅవుట్లో ఇళ్ల స్థలాలివ్వాలని వినతి

కాకినాడ, మే 15: యు కొత్తపల్లి మండలం కొమరగిరి లేఅవుట్లో



కొమరగిరి గ్రామ పేదలకు ఇళ్ళస్థలాలు ఇవ్వాలని గ్రామ మహిళలు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లాను కోరారు. గ్రామ సర్పంచి డాక్టర్ కండిపిల్లి సత్యశ్రీ, మాజీ ఎంపీటీసీ కండిపిల్లి నూకరాజుల ఆధ్వర్యంలో మహిళలు కలెక్టర్ కార్యాలయం చేరుకుని జిల్లా కలెక్టర్ కృతికా శుక్లాకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న కాలనీ పేరిట కొమరగిరి గ్రామానికి చేర్చి సుమారు 350 ఎకరాలు లేఅవుట్ ఏర్పాటు చేసి 50వేల మంది కాకినాడ నగరానికి చెందిన పేద ప్రజలకు ఇంటి స్థలాలు మంజూరు చేశారని తెలిపారు. తమ గ్రామానికి సుమారు 287 మందికి అక్కడ ఇంటి స్థలాలు మంజూరు కాగా వారిలో 150మందికి మాత్రమే ఇచ్చారని మిగిలిన లబ్దిదారులకు ఇప్పటికీ స్థలాలు ఇవ్వలేదని అన్నారు. అధికారులకు ఎన్ని మార్లు అర్జీలు పెట్టినా ఫలితం లేదన్నారు. గ్రామ వీఆర్వో, కార్యదర్శి, వలంటీర్లు కుమ్మక్కై పేదలకు దక్కాల్సిన స్థలాలు అమ్ముకుంటున్నారని ఆరోపించారు. నిజమైన నిరుపేద లబ్దిదారులకు రెవిన్యూ అధికారులు ఇళ్ళస్థలాలు లేకుండా చేశారని చెప్పారు. దీనిపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ స్థలాలు మెరక చేసి ఇస్తామన్నారని, ముందు స్థలాలు చూపిన తర్వాత చదును చేయాలని కోరగా కలెక్టర్ సానుకూలంగా స్పందించారని సత్యశ్రీ, నూకరాజులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమరగిరి గ్రామ మహిళలు పాల్గొన్నారు.

# సికింద్రాబాద్ - తిరుపతి - సికింద్రాబాద్ వందే భారత్ రైలు రెట్టింపైన 16 కోచ్‌లతో 17 మే 2023 నుండి వేగవంతమైన ప్రయాణం

**రైలులో సీట్ల సామర్థ్యం 530 నుండి 1,128కి పెంపుదల**

**ప్రయాణ సమయం 15 నిమిషాలు తగ్గుదల**

హైదరాబాద్: ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గారు 8 ఏప్రిల్ 2023న జెండా ఊపి ప్రారంభిం చిన సికింద్రాబాద్ - తిరుపతి - సికింద్రాబాద్ వందే భారత్ రైలు ఇప్పుడు వేగంగా మరియు అధిక ప్రయాణీకుల సామర్థ్యంతో ప్రయాణించనుంది. 8 కోచ్‌లు మరి యు 530 మంది ప్రయాణీకుల సామర్థ్యంతో ప్రయాణించే రైలు అందించబోతుంది. దీనివల్ల, రెండు దిశలలో ప్రయాణ సమయం కూడా 15 నిమిషాలు తగ్గుతోంది మరియు రైలు ప్రస్తుతం ఉన్న 8 ½ గంటల వ్యవధికి పడుతోంది. ప్రస్తుతం 8 గంటల 15 నిమిషాలలో ప్రయాణాన్ని పూర్తి చేస్తుంది. రైలు నం. 20701/02 సికింద్రాబాద్ - తిరుపతి - సికింద్రాబాద్ వందే



















16 కోచ్‌లు మరియు 1,128 అదిక ప్రయాణికుల సామర్థ్యం తో 17 మే 2023 నుండి సేవలను భారత్ ఎక్స్‌ప్రెస్ ప్రారంభంలో 8 కోచ్‌ల కూర్పుతో ప్రవేశపెట్టబ డింది. ఇందులో 01 ఎగ్జిక్యూటివ్ క్లాస్ మరియు 07 చైర్ కార్లు ఉ న్నాయి. సాధారణ సేవలను ప్రవేశపెట్టినప్పటి నుండి, రైలు స్థిరంగా 100% కంటే ఎక్కువ సామర్థ్యంతో ప్రయాణికుల ప్రోత్సాహంతో నడుస్తోంది. రైలు నంబర్ 20701 సికింద్రాబాద్ - తిరుపతి వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ఏప్రిల్‌లో 131% మరియు మే 2023లో 135%, రైలు నంబర్ 20702 తిరుపతి - సికింద్రాబాద్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ఏప్రిల్‌లో 136% మరియు మే 2023లో. 138% మేర ప్రయాణికుల నుండి విశేషమైన స్పందనను నమోదు చేసింది. ప్రయాణీకుల సంఖ్య పరంగా, 15 మే 2023 వరకు, మొత్తం 44,992 మంది ప్రయాణికులు రెండు దిశలలో వందే భారత్ రైలు సేవలను పొందారు. వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌లో సికింద్రాబాద్ నుంచి తిరుపతికి 21,798 మంది ప్రయాణికులు రాగా, తిరుపతి నుంచి సికింద్రాబాద్‌కు మరో 23,194 మంది ప్రయాణికులు ప్రయాణించారు. ముఖ్యముగా, కోచ్‌ల యొక్క రెండు విభాగాలు - ఎగ్జిక్యూటివ్ మరియు చైర్ కార్ 100% కంటే ఎక్కువ ప్రోత్సాహాన్ని పొందాయి. దీని ప్రకారం, రైలు 17 మే 2023 నుండి ప్రస్తుత 8 కోచ్ కెపాసిటీకి బదులుగా 16 కోచ్ ల సామర్థ్యంతో నడపబడుతోంది. కొత్త కంపోజిషన్‌లో 1,024 కెపాసిటీతో 14 చైర్ కార్లు ఉ ంటాయి (గతంలో 478 సామర్థ్యం ఉన్న 6కి బదులుగా) మరియు 02 ఎగ్జిక్యూటివ్ 104 కెపాసిటీతో క్లాస్ (52 సామర్థ్యం ఉన్న అంతకు ముందు 1 కోచ్‌కి బదులుగా). అంతేకాకుండా, సికింద్రాబాద్ మరియు తిరుపతి మధ్య వందే భారత్ ఎక్స్‌ప్రెస్ కూడా రెండు దిశలలో ప్రయాణ సమయాన్ని 15 నిమిషాలు తగ్గించడంతో వేగంగా తయారు చేయబడింది. అందుకని, సికింద్రాబాద్ మరియు తిరుపతి మధ్య దూరం రెండు దిశలలో అంత కుముందు 8 ½ గంటల వ్యవధిలో కాకుండా 8 గంటల 15 నిమిషాల లో చేరుతుంది. తగ్గిన ప్రయాణ సమయానికి అనుగుణంగా, స్టేషన్‌లలో రైలు సమయాలు కూడా 17 మే 2023 నుండి క్రింది విధంగా సవరించబడ్డాయి: ఈ సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ. అరుణ్ కుమార్ జైన్ మాట్లాడుతూ కోచ్‌ల రెట్టింపుతో అధిక సంఖ్యలో రైలు ప్రయాణికులు వందే భారత్ రైలు సేవలను పొందగలుగుతారని అయన తెలిపారు. కోచ్‌లను సకాలంలో రెట్టింపు చేయడం కూడా అదనం అని, ఈ వేసవి సెలవుల సీజన్‌లో ఎక్కువ సంఖ్యలో ప్రయాణికులు తిరుపతికి వచ్చే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. ఇంకా, ప్రయాణ సమయం తగ్గింపు తో రైలు ప్రయాణీకులకు వారి ప్రయాణాన్ని వేగంగా మరియు మరింత సౌకర్యవంతమైన రీతిలో పూర్తి చేయడంలో సహాయపడుతుంది.

## సిసి రోడ్ల పనులు నిర్మాణం ప్రారంభం



గుంటూరు మే 15 ప్రజాపాలన ప్రతినిధి: సోమవారం ఉదయం గుంటూరు పశ్చిమ నియోకవర్గంలోని స్థానిక 43వ డివిజన్ లో సిసిరోడ్లు పనుల నిర్మాణానికి, అభివృద్ధి పనులకు గుంటూరు పశ్చిమ నియోజకవర్గ శాశన సభ్యులు మద్దాళి గిరిధర్ రావు గారి చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. ఈ సంధర్భంగా 43వ డివిజన్ లో గల విష్ణు నగర్ 3వ లైను నందు 35లక్షల రుపాయలతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు కొబ్బరికాయ కొట్టి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమం అనంతరం మద్దాళి గిరిధర్ రావు గారు మాట్లాడుతూ ప్రజల సంక్షేమంతో పాటు నియోజకవర్గాల అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎంతగానో కృషి చేస్తున్నారని తెలిపారు. నగరాభివృద్ధిలో భాగంగా మున్సిపల్ పరిధిలోని డివిజన్ల అభివృద్ధి కొసం దశల వారీగా రోడ్ల నిర్మాణాలు చేపడుతున్నామని తెలిపారు. రోడ్లు అభివృద్ధి చెంది, డివిజన్ల లో ఉన్న మౌలిక సమస్యలు పరిష్కరించినప్పుడే ప్రజలు సంతోషంగా ఉంటారన్నారు. అన్నీ డివిజన్లలో అస్తవ్యస్థంగా ఉన్న రోడ్ల దుస్థితిని స్థానికులు తమ దృష్టికి తీసుకురాగానే ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గారి సహకారంతో అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు చేసినట్లు పేర్కొన్నారు. అభివృద్ధి సంక్షేమంలో ఏది ఆగడానికి వీలు లేదని అభివృద్ధి సంక్షేమం ను పరుగులు పెట్టిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో అత్యంత ప్రతికూల పరిస్థితులు ఉన్నా.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అత్యంత దారుణంగా ఉన్నా.. ఈ కారణాలేవి చెప్పకుండా, చెప్పిన ప్రతి హామీని సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి నెరవేర్చుతున్నారని అన్నారు. ఒక వైపు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూనే..మరో వైపు అభివృద్ధి అన్నట్లుగా రెండు కళ్లులా సంక్షేమం, అభివృద్ధి పనులు పెద్ద ఎత్తున చేపడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో 43వ డివిజన్ ఇంచార్జ్ మందాల కోటిరెడ్డి గారు, సతీష్ రెడ్డి గారు,ఉడుముల కృష్ణా రెడ్డి గారు, లింగా రెడ్డి గారు, రమేష్ ఫారు, వెంకటేశ్వర రెడ్డి గారు, కరుణాకర్ రెడ్డి గారు, రవీంద్ర గారు, వెంకటేశ్వర్లు నాయక గారు, ప్రేమ్ గారు, వీరారెడ్డి గారు తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీపై వ్యవసాయ యంత్ర పరికరాలు వాహనాల ను అందజేసిన ఎమ్మెల్యే మొండితోకజగ న్ మోహన్ రావు



నందిగామ మే 15 ప్రజాపాలన ప్రతినిధి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ఏర్పాటుచేసిన కార్య క్రమంలో వైయస్సార్ యంత్ర సేవా పథకం ద్వారా సి. హెచ్.సి గ్రూపుల రైతులకు ప్రభుత్వం నుండి సబ్సి డీపై మంజూరైన వాహనాలు మరియు వ్యవసాయ యంత్ర పరికరాలను శాసనసభ్యులు మొండితోక జగ న్ మోహన్ రావు సోమవారం అందజేశారు.ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూవ్యవసాయం దండగ" అంటూ సాగును నిర్లక్ష్యం చేసి అన్నదాతలను కడగం డ్ల పాలు చేసిన గత పాలకుల నాటి దుస్థితిని సమూ లంగా మార్చేందుకు ఏపీలోని సీఎం జగన్ మోహన్ రె డ్డి సారథ్యంలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వివిధ రకాలైన పథకాలను అమలు చేస్తుందన్నారు. ఇందులో భాగంగా 'విత్తనం నుండి పంట విక్రయం వ రకు అన్ని సేవలు రైతన్న గడప వద్దనే' అందించే వన్ స్టాప్ సెంటర్లుగా వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాలు ఏ ర్పాటు చేసి, వైఎస్సార్ రైతు భరోసా క్రింద రైతన్నలకు ఏటా రూ.13,500 పెట్టుబడి సాయం అందిస్తున్నామ ని తెలిపారు. అదేవిధంగా వ్యవసాయానికి అవసర మైన యంత్ర పరికరాలను కూడా ప్రభుత్వం 40% శా తం సబ్సిడీపై అందజేస్తూ రైతులకు మరింత సాయం చేస్తున్నట్లు తెలిపారు అనాసాగరం, లింగాలపాడు గ్రా మాలకు చెందిన గ్రూపుల రైతులకు సుమారు రూ.16 లక్షల విలువ గల వ్యవసాయ పరికరాలను అందజే శామని తెలిపారు.

**లబ్ధిదారుడికి 6చక్రాలట్రాన్స్ పోర్ట్ వాహనంమంజూరు**

చందర్లపాడు మే 15 ప్రజాపాలన ప్రతినిధి మండలం లోని ఉస్తేపల్లి గ్రామానికి చెందిన పేమ్మాడి సైదులు అ నే లబ్ధిదారుడికి ప్రధానమంత్రి మత్స సంపద యోజ న పథకం మరియు ఫిష్ ఆంధ్ర పథకంలో భాగంగా కేం ద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త రాయితీపై మంజూరై న 6 చక్రాల డీసీఎం లారీ వాహనాన్ని శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు మత్స్యకా రుడు కి అందజేశారుఈ కార్యక్రమంలో మార్కెట్ యా ర్డ్ చైర్మన్ మహమ్మద్ మస్తాన్, ఏపీ ఆగ్రో డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ మంగునూరు కొండారెడ్డి, వైస్ చై ర్మన్ నల్లమల్లి మురళి, జడ్పిటిసి గాదెల బాబు, ఎం పీపీ అరిగెల సుందరమ్మ,కరిముల్లా, బండారు వెంక ట్రావు, వ్యవసాయ అధికారి ఖాసిం తదితరులు పా ల్గొన్నారు

## యువగళం పాదయాత్ర వంద రోజుల పూర్తి,డా.చదలవాడ అరవింద బాబు యువగళం



పల్నాడు జిల్లా. నరసరావుపేట. మే 15 (ప్రజాపాలన ప్రతినిధి.): నరసరావుపేట పట్టణంలో స్థానిక 08 వార్డులో యువగళం పాదయాత్ర వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా,నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు యువగళం-ప్రజాగళం పాదయాత్రకు సంఘీభావంగా రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి షేక్ మొహమ్మద్ రఫీ కేక్ కటింగ్ చేసి డా.చదలవాడ అరవింద బాబు తినిపించారు.ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అవినీతి పాలనతో నరసరావుపేటలో అభివృద్ధి కుంటుపడిందని నీతి నిజాయితీగా పాలన చేసే అరవింద బాబును గెలిపించుకొని అభివృద్ధిని పరుగులు పెట్టిస్తామని తెలుగు యువత నాయకులు తెలిపారు.ప్రజా ధనాన్ని దోచుకొని బినామీల పేరుతో దాచుకునే గోపిరెడ్డి వద్దు నిజాయితీగా సంపాదించిన ప్రతి రూపాయిని ప్రజల కోసం ఖర్చు చేసే అరవింద బాబు ముద్దు అంటూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రసూల్,బుడే,హాజీ కరిముల్లా,మీరావలి,సైదా వలి,గౌస్,కరీం,పీర్ వాలి,గౌస్ పీరా,గౌస్,గడ్డం కరిముల్లా,ఖాజావలి,మోహన్ రావు,మాబు,నాగూర్,సలాం,బాజీ,ఖాసీం పీరా,వైదన్ వెంకట్,బుల్లెట్ భాష,జానీ,ఇమ్రాన్,రషీద్, పరిమి,కరిముల్లా,హాజీ సుభాని,ఆదం,సాల్మన్,రమేష్,కాసా సుధాకర్,అజీమ్ తదితరులు పాల్గొన్నారు.బి

## ముఖ్యమంత్రి సహాయ నిధి పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట మే 15 ప్రజాపాలన ప్రతినిధి: పట్టణపరి ధిలో మిట్టగూడెంకు చెందిన పిట్టల ఈదమ్మకి ముఖ్య మంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన 1 లక్ష 20 వే ల రూపాయల చెక్కును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్,జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ సభ్యులు సామినేని ఉ దయభాను లబ్ధిదారురాలికి అందజేశా రుఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు,మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభా కర్,పట్టణ అధ్యక్షులు ఆకుల శ్రీకాంత్ (బాజీ),పట్టణ ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు కటారి హరిబాబు తదితరులు పాల్గొన్నారు



## సాంగ్ షూట్ కోసం 'వీరమల్లు' సన్నద్ధం





పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ – క్రియేటివ్ డైరెక్టర్ క్రిష్ కాంబినేషన్ లో తెరకెక్కుతున్న భారీ సినిమా 'హరిహర వీరమల్లు'. అయితే, ఈ సినిమా టీమ్ తదుపరి షెడ్యూల్ కోసం సన్నద్ధం అయ్యింది. ఇంటర్వెల్ కి ముందు వచ్చే ఓ సాంగ్ ను షూట్ చేయడానికి దర్శకుడు క్రిష్ రెడీ అయ్యాడు. ఈ నెల నాలుగో వారం నుంచి ఈ సాంగ్ ను రామోజీ ఫిల్మ్ సిటీలో షూట్ చేయనున్నారు. కాగా మొఘల్ కాలం నాటి ఫిక్షన్ కథతో ఈ సినిమా తెరకెక్కుతోంది. ఇక ఈ సినిమాలో జాక్వెలిన్ ఫెర్నాండెజ్ ఓ కీలక పాత్రలో నటిస్తోంది. అలాగే ఈ మూవీలో హీరోయిన్ గా నిధి అగర్వాల్ నటిస్తోంది. ఈ సినిమాని పాన్ ఇండియా సినిమాగా తీసుకురానున్నారు. మెగా సూర్య ప్రొడక్షన్స్ బ్యానర్ పై ప్రముఖ నిర్మాత ఏ ఎం రత్నం ఈ సినిమాని భారీగా నిర్మిస్తున్నారు. ఈ సినిమా కోసం పవన్ ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మరీ ఈ సినిమా ఎలా ఉండబోతుందో చూడాలి.

## కాజల్ విషయంలో ఆ తేడా తెలుస్తుంది..!

ఒకప్పుడు స్టార్ హీరోయిన్ గా స్టార్స్ అందరితో నటించి మెప్పించిన కాజల్ ఆఫ్టర్ మ్యారేజ్ తన దూకుడు తగ్గించింది. ముఖ్యంగా పెళ్లి తర్వాత వెంటనే ఒక బిడ్డకు తల్లైనా కాజల్ లుక్స్ లో చాలా మార్పులు వచ్చాయి.ఎంత అందంగా రెడీ అవుతున్నా కాజల్ లో ఇదివరకు ఉన్న ఛార్మింగ్ కనిపించట్లేదు. అది ఆమె తప్పు ఏమి కాదు. బిడ్డకు తల్లైనా తర్వాత సహజంగానే కొన్ని మార్పులు వస్తాయి. అయినా కూడా మళ్లీ హీరోయిన్ గా సత్తా చాటాలని చూస్తుంది కాజల్. ప్రస్తుతం ఇండియన్ 2 NBK108 సినిమాల్లో నటిస్తున్న కాజల్ మరో సినిమాకు సైన్ చేయలేదు. టాలీవుడ్ నుంచి కాజల్ కి పెద్దగా అవకాశాలు రావట్లేదని టాక్. కాజల్ లోని కొద్దిపాటి మార్పులు దర్శక నిర్మాతలు ఆమెను కాదనేలా చేస్తున్నాయి.అయితే కాజల్ మాత్రం తన రూట్ మార్చి ఫిమేల్ సెంట్రిక్ సినిమాలు చేయాలని చూస్తుంది. స్టార్ హీరోల్లో కమర్షియల్ సినిమా ఆఫర్లు రాకపోయినా లేడీ ఓరియెంటెడ్ సినిమాలు చేయాలని అనుకుంటుంది.అందుకే తన టీం తో స్టార్ సినిమాల కన్నా తనని సోలోగా పెట్టి చేసే కథలు ఏమన్నా ఉంటే వారికి వెల్కం అనేస్తుందట. మరో వెర్షన్ ఏంటంటే కాజల్ తో జత కట్టేందుకు స్టార్స్ ఎవరు అంతగా ఇంట్రెస్ట్ చూపట్లేదని అంటున్నారు. అయితే ఒకప్పటిలా పెళ్లైన హీరోయిన్స్ సత్తా చాటలేరన్న సెంటిమెంట్ బ్రేక్ చేసి ఈమధ్య ఆఫ్టర్ మ్యారేజ్ కూడా అదరగొట్టేస్తున్నారు హీరోయిన్స్.కాజల్ విషయంలో కూడా రానున్న రోజుల్లో ఆమె సక్సెస్ ఫుల్ కెరీర్ కొనసాగించే అవకాశం ఉంది. అయితే ఈలోగా వెరైటీ కథలతో తన టాలెంట్ చూపించాలని అనుకుంటుంది కాజల్. మరి అమ్మడికి ఇవి ఒకప్పటి ఫాం తెచ్చేందుకు సపోర్ట్ చేస్తాయా లేదా అన్నది చూడాలి.



## మహేష్ క్యారెక్టర్ లో నెగిటివ్ షేడ్స్




మహేష్ బాబు తన తాజా చిత్రాన్ని త్రివిక్రమ్ దర్శకత్వంలో చేస్తున్నాడు. అయితే, తాజాగా ఈ సినిమాకి సంబంధించి ఓ ఇంట్రెస్టింగ్ గాసిప్ నెట్టింట వైరల్ అవుతుంది. ఈ సినిమాలో మహేష్ క్యారెక్టర్ లో నెగిటివ్ షేడ్స్ ఉంటాయని టాక్ నడుస్తోంది. ఈ చిత్రంలో మహేష్ డ్యూయల్ రోల్ లో నటించనున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే మహేష్ ఒక క్యారెక్టర్ లో నెగిటివ్ షేడ్స్ ఉంటాయట. అయితే, దుర్మార్గుల పై విలనీజం ఉన్న ఓ హీరో చేసే ఫైట్ ఈ సినిమాలో మెయిన్ హైలైట్ అని తెలుస్తోంది.ఇక మహేష్ –త్రివిక్రమ్ కలయికలో ఈ సినిమా వస్తుండే సరికి, ఈ సినిమా పై భారీ అంచనాలు ఉన్నాయి. పైగా ఈ సినిమాను తెలుగుతో పాటు హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో కూడా ఒకేసారి రిలీజ్ చేసేందుకు చిత్రబృందం ప్లాన్ చేస్తోంది. హారిక హాసిని క్రియేషన్స్ భారీ ఎత్తున ఈ సినిమాని ఈ సినిమాని నిర్మిస్తోంది. థమన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాను 2023 సంక్రాతికి విడుదల చేయనున్నట్లు సమాచారం.

## సెన్సార్ నుంచీ మంచి శకునములే..

టాలీవుడ్లో ఇప్పుడు ఎంతో మంది యంగ్ హీరోలు వరుసగా సినిమాలు చేస్తున్నారు. అయితే అందులో కొందరు మాత్రమే ప్రత్యేకతను చాటుకుంటోన్నారు. అలాంటి వారిలో సంతోష్ శోభన్ ఒకడు. చిన్న వయసు నుంచే సినిమాల్లో నటిస్తోన్న అతడు.. హీరోగా మారిన తర్వాత వైవిధ్యాన్ని చూపిస్తోన్నాడు. ఈ క్రమంలోనే ఇప్పుడు 'అన్నీ మంచి శకునములే' అనే మూవీ చేశాడు.సంతోష్ శోభన్ హీరోగా టాలెంటెడ్ డైరెక్టర్ నందినీ రెడ్డి తెరకెక్కించిన చిత్రమే 'అన్నీ మంచి శకునములే'. మాళవిక నాయర్ హీరోయిన్గా చేసిన ఈ మూవీని స్వప్న సినిమాస్ బ్యానర్పై ప్రియాంక దత్ నిర్మించారు. ఇందులో రాజేంద్రప్రసాద్ నరేష్ రావు రమేష్ గౌతమి రోహిణి వంటి పేరున్న నటీనటులు కీలక పాత్రలను చేశారు. మిక్కీ జే మేయర్ దీనికి మ్యూజిక్ ఇచ్చాడు.ఫుల్ లెంగ్త్ ఫ్యామిలీ ఎంటర్టైనర్గా రాబోతున్న 'అన్నీ మంచి శకునములే' సినిమాను మే 18వ తేదీన ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతున్నారు. దీంతో చిత్ర యూనిట్ ప్రమోషన్ కార్యక్రమాలను ముమ్మరం చేసేసింది. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించిన ఈవెంట్లు ఇంటర్వ్యూలు కూడా జరిగాయి. ముఖ్యంగా కొత్త రకం ప్రమోషన్స్తో నిర్మాతలు ముందుకు వస్తున్నారు.సరికొత్త కాన్సెప్టుతో తెరకెక్కిన 'అన్నీ మంచి శకునములే' మూవీ తాజాగా సెన్సార్కు వెళ్లింది. ఈ సినిమాను చూసిన బోర్డు సభ్యులు ఎలాంటి కట్లు బీప్లు డైలాగ్ మ్యూట్లు లేకుండా దీనికి క్లీన్ 'యూ' సర్టిఫికెట్ను జారీ చేశారు. ఈ విషయాన్ని చిత్ర యూనిట్ సోషల్ మీడియా ఖాతాల ద్వారా ప్రకటించింది. అంటే అన్ని వర్గాల వాళ్లూ ఈ సినిమాను చూడొచ్చన్న మాట.'అన్నీ మంచి శకునములే' మూవీకి ఎంతో మంది స్టార్లు కూడా సపోర్టును అందిస్తున్నారు. ఇటీవలే ఈ సినిమా ట్రైలర్ను యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ లాంచ్ చేశాడు. ఇక ఆదివారం సాయంత్రం జరిగిన ప్రీ రిలీజ్ ఈవెంట్కు దుల్కర్ సల్మాన్ నేచురల్ స్టార్ నాని గెస్టులుగా వచ్చారు. అలాగే మరికొందరు ప్రముఖులు ఈ సినిమాకు ప్రచారం చేస్తున్నారు. దీంతో కొద్ది రోజులుగా ఈ సినిమా హడావిడే కనిపిస్తోంది.




## రంగబలి మరో దసరా అవుతుందా..?

ఒకప్పుడు స్టార్ డైరెక్టర్స్ మాత్రమే ఇండస్ట్రీ హిట్ సినిమాలు తీస్తారు.. బ్లాక్ బస్టర్ సినిమాలకు వారికి తెలిసినట్టుగా ఫార్మెట్ ఎవరికీ తెలియవు అనే టాక్ ఉండేది. కానీ ఈమధ్య యువ దర్శకులు రావడం రావడమే బ్లాక్ బస్టర్ తో సత్తా చాటుతున్నారు. ఉప్పెనతో బుచ్చి బాబు దసరాతో శ్రీకాంత్ ఓదెల ఇలాంటి దర్శకులు టాలీవుడ్ కి కొత్త ఉత్సాహాన్ని ఇస్తున్నారు. ఇప్పుడు ఇదే దారిలో మరో యువ దర్శకుడు తన సత్తా చాటేందుకు రెడీ అవుతున్నాడు. నాగ శౌర్య హీరోగా నూతన దర్శకుడు పవన్ బాసంశెట్టి డైరెక్షన్ లో వస్తున్న సినిమా రంగబలి.దసరా సినిమా నిర్మించిన సుధాకర్ చెరుకూరి ఈ సినిమా నిర్మిస్తున్నారు. ఈ మూవీ




కూడా పీరియాడికల్ గానే వస్తుందని తెలుస్తోంది. ఆల్రెడీ అలాంటి కథతో వచ్చిన దసరా సూపర్ హిట్ కాగా మరోసారి విలేజ్ బ్యాక్ డ్రాప్ లో పీరియాడికల్ సినిమాతో రంగబలి వస్తుంది.ఈ సినిమా నాగ శౌర్య కి దసరా లాంటిదని చెప్పుకుంటున్నారు. నిర్మాత కూడా అతనే కాబట్టి ఎక్కడ కాంప్రమైజ్ కాకుండా అనుకున్న కథను అనుకున్న విధంగా తెరకెక్కించేలా ప్లాన్ చేస్తున్నారట.నాని దసరా సినిమా కథ అంత గొప్పగా లేకపోయినా శ్రీకాంత్ టేకింగ్ కి మార్కులు పడ్డాయి. నాని నటన కూడా హైలెట్ గా నిలిచింది. మరి దసరా మ్యాజిక్ రిపీట్ చేయాలని చూస్తున్న నాగ శౌర్య ఆ రేంజ్ హిట్ అందుకుంటాడా లేదా అన్నది చూడాలి. ఈమధ్య వరుస ఫ్లాపులతో కెరీర్ ని రిస్క్ లో పడేసుకున్న నాగ శౌర్య రంగబలితో హిట్ ట్రాక్ ఎక్కాలని చూస్తున్నాడు. ఈ ఇయర్ ఆల్రెడీ ఫలానా అబ్బాయి ఫలానా అమ్మాయి సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన నాగ శౌర్య అది కూడా ఫ్లాప్ అవడంతో తన అంచనాలన్నీ రంగబలి మీద పెట్టుకున్నాడు. ఈ సినిమాలో యుక్తి తరేజా హీరోయిన్ గా నటిస్తుంది. నాగ శౌర్య రంగబలి జూలై 7న రిలీజ్ ఫిక్స్ చేశారు.

## "బోయపాటి రాపో ఫస్ట్ థండర్" మైండ్ బ్లోయింగ్: ఛార్మీ కౌర్



టాలీవుడ్ యంగ్ హీరో, ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని మరియు మాస్ డైరెక్టర్ బోయపాటి శ్రీను మొదటిసారిగా ఒక యాక్షన్ డ్రామా కోసం చేతులు కలిపారు. ఈ చిత్రానికి తాత్కాలికంగా బోయపాటి రాపో అని టైటిల్ పెట్టారు. రామ్ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ ఫస్ట్ థండర్ పేరిట వీడియో ను విడుదల చేశారు. రామ్ పోతినేని చెప్పిన మాస్ డైలాగ్తో ఫస్ట్ థండర్ పవర్ ఫుల్ గా ఉంది. మ్యూజికల్ సెన్సేషన్ థమన్ యొక్క పవర్ ఫుల్ బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ హైలైట్ గా నిలవడం మాత్రమే కాకుండా, టీజర్ ను వేరే లెవెల్ కి తీసుకు వెళ్ళింది. రామ్ రగ్డ్ లుక్ చాలా బాగుంది. ఈ ఫస్ట్ వీడియో కి ప్రేక్షకుల నుండి, అభిమానుల నుండి సూపర్ రెస్పాన్స్ వస్తోంది. సినీ ప్రముఖులు సైతం ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. నటి, ప్రొడ్యూసర్ ఛార్మీ ఈ వీడియో పై రెస్పాండ్ అయ్యారు. మైండ్ బ్లోయింగ్ అంటూ చెప్పుకొచ్చారు. ఛార్మి కౌర్ మరియు పూరీ జగన్నాథ్ ల తో రామ్ మరొక చిత్రం డబుల్ ఇస్మార్ట్ ను చేస్తున్నారు. వచ్చే ఏడాది ఈ సినిమా రిలీజ్ కానుంది. శ్రీలీల, సాయి మంజ్రేకర్ కథానాయికలుగా నటిస్తున్న ఈ బోయపాటి రాపో చిత్రాన్ని శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ బ్యానర్పై శ్రీనివాస చిట్టూరి నిర్మిస్తున్నారు. థమన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమా అక్టోబర్ 20, 2023న వరల్డ్ వైడ్ గా థియేటర్ల లో విడుదల కి సిద్ధం అవుతోంది.



Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com